3 లో..

PHYSICS WALLAH

ఫిజిక్స్‌వాలాకు
రూ.1750 కోట్ల నిధులు

NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక

3 లో..



మారుతి సుజుకి సరికొత్త
వాగనర్ వాల్ట్

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, ఆదివారం 22-09-2024 సంపుటి : 15 సంచిక : 89, పేజీలు 12 వెల : 4/-



ప్రశ్నించడమే ప్రజాస్వామ్యమని

# నమ్మిన వ్యక్తి సీతారాం ఏచూరి..

- ఏచూరి సంస్మరణలో సభలో కేటీఆర్
- సిద్ధాంతం చుట్టూ నిలబడిన యోధుడు
- మౌనమే అతి పెద్ద ప్రమాదం అన్న
- ఏచూరి జీవితం మాలాంటి వారికి మార్గదర్శకం

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

ఎప్పుడు ఏ కండువా మారుస్తారో తెలియని ఫిరాయింపుల కాలంలో ఒకే పార్టీలో ఏచూరి నిలబడ్డారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఇవాళ జరిగిన సీపీఎం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ.. సిద్ధాంతం చుట్టూ నిలబడ్డ నిబద్ధత కలిగిన నాయకుడు సీతారాం ఏచూరి అన్నారు. ఉన్నత కుటుంబంలో పుట్టి అణగారిన వర్గాల కోసం పోరాడారని తెలిపారు. ప్రశ్నించడమే ప్రజాస్వామ్యమని నమ్మిన వ్యక్తి ఏచూరి అని తెలిపారు. పార్టీలు సిద్ధాంతాలు వేరుకావొచ్చు కానీ ఉద్యమాల నుంచి వచ్చిన బిడ్డలుగా మాది రక్త సంబంధం అన్నారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డప్పుడు మౌనంగా ఉండటం ప్రమాదమని ఏచూరి చెప్పారని వెల్లడించారు. ఏచూరి చెప్పిన సిద్ధాంతాలతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డప్పుడు మేము పోరాడుతామన్నారు. సీతారాం ఏచూరి జీవితం తమ లాంటి యువతరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. సీపీఎం తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సీపీఎం నేతలు బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, మాజీ మంత్రి కేటీఆర్, ఎంఎల్సీ కోదండరాం, పలువురు సీపీఎం నేతలు హాజరయ్యారు.



# ఏచూరి స్ఫూర్తితో జమిలీ ఎన్నికలను అడ్డుకుంటాం

- నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడిన నేత అతను
- బిజెపి జమిలీ పేరుతో కుట్రకు పాల్పడుతోంది
- దేశాన్ని కబలించేందుకే మోడీ జమిలీ రాగం
- ఈ విపత్తు సమయంలో ఏచూరి లేకపోవడం దురదృష్టం
- సీతారాం ఏచూరి సంస్మరణ సభలో రేవంత్ రెడ్డి

వార్త 2లో

కామ్రేడ్ ఏచూరి చూపిన మార్గంలో జమిలి ఎన్నికలను అడ్డుకుంటామని, పోరాడుతామని అన్నారు రేవంత్ రెడ్డి. జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని కబళించాలని బీజేపీ చూస్తున్న సమయంలో సీతారాం ఏచూరి మనకు దూరం కావడం అంతులేని అవేదనను మిగిల్చిందన్నారు.. హైదరాబాద్ రవీంద్ర భారతిలో నేడు జరిగిన సీపీఎం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభలో ఆయన పాల్గొన్నారు.



# ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

పోలీస్ శాఖ సహకారంతో నిందితులపై రౌడీషీట్స్
దాడికి గురైన డ్రైవర్‌ను పరామర్శించిన సజ్జనర్

వార్త 2లో

# పీఏసీ సమావేశాన్ని బహిష్కరించాం : వేముల ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్ : నీలగిరి వార్త ప్రతినిధి

అసెంబ్లీ కమిటీ హాల్‌లో ప్రజా పద్దుల కమిటీ(పీఏసీ) సమావేశం ప్రారంభమైంది. పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతోంది. సమావేశానికి శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పీఏసీ సభ్యులు హాజరయ్యారు. అయితే పీఏసీ సమావేశాన్ని బీఆర్ఎస్ సభ్యులు బహిష్కరించారు. చైర్మన్‌గా అరికెపూడి గాంధీని నియమించడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి శ్రీధర్ బాబును నిలదీశారు. పీఏసీ ఎంపిక తీరును నిరసిస్తూ బహిష్కరించామని ప్రశాంత్ రెడ్డి తెలిపారు. పీఏసీ ఎంపీ అప్రజాస్వామికంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు. పీఏసీ చైర్మన్ ఎంపిక సమయంలో ప్రతిపక్ష నేతను సంప్రదించలేదు. పీఏసీ చైర్మన్‌ను ఎన్నుకోలేదు.. ఎంపిక చేశారని ప్రశాంత్ రెడ్డి తెలిపారు.



ఈనెల 28న రాష్ట్రానికి

# రాష్ట్రపతి ముర్ము రాక ..


## ఏర్పాట్లను సమీక్షించిన సీఎస్



హైదరాబాద్ : నీలగిరి వార్త ప్రతినిధి

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఈ నెల 28న తెలంగాణలో ఒకరోజు పర్యటనకు వస్తున్నారు. ఆమె పర్యటన సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం అధికారులతో సమావేశమై సమీక్ష నిర్వహించారు. 28న ఉదయం నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవాన్ని, సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో జరిగే భారతీయ కళా మహోత్సవంలో ఆమె పాల్గొంటారని సీఎస్ వివరించారు.రాష్ట్రపతి రాక ఏర్పాట్లపై శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను కోరారు. విమానాశ్రయం, రాష్ట్రపతి నిలయం, అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక పరికరాలు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్రపతి కార్యాలయ అవసరాలకు అనుగుణంగా సహాయక సిబ్బందితో పాటు మహిళా వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలన్నారు. అధికారులతో చేపట్టాలని ఆర్ అండ్ బీ శాఖకు ఆదేశించారు.





లడ్డూ కల్తీ చేయడమే

# కాకుండా ఎదురు దాడా

వార్త 2లో

జగన్‌పై
చంద్రబాబు ఆగ్రహం
చరిత్ర హీనులుగా
మిగిలేలా శిక్షిస్తాం

తిరుమల పవిత్రతకు పూర్వవైభవం తీసుకొస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. తప్పు చేసిన వారు చరిత్ర హీనులుగా మిగిలిపోయేలా కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. సచివాలయంలో నేడు ఆయన మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడుతూ, ఈ వ్యాఖ్యలు చేశారు.

# రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు..!

న్యూఢిల్లీ: నీలగిరి వార్త ప్రతినిధి

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నమోదైంది. ఇటీవలే అమెరికా పర్యటనలో ఒక వర్గానికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలకు గానూ కర్ణాటకలోని బీజేపీ నేతలు రాహుల్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నేతల ఫిర్యాదు మేరకు రాహుల్‌పై బెంగళూరులోని హైగ్రౌండ్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.కాగా, ఈ నెల ఆరంభంలో రాహుల్ గాంధీ అమెరికా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా ప్రవాస భారతీయులతో ఆయన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్, ప్రధాని మోదీ, బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఇదే సమయంలో వాషింగ్టన్‌లోని జార్జ్‌టౌన్ యూనివర్సిటీ విద్యార్థులతో ఆయన మాట్లాడారు.



# ఢిల్లీ నూతన సీఎంగా ఆతిశీ ప్రమాణ స్వీకారం

హైదరాబాద్ : నీలగిరి వార్త ప్రతినిధి

ఢిల్లీకి నూతన ముఖ్యమంత్రి వచ్చారు. శనివారం సీఎంగా ఆతిశీ ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ నివాస్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ హాజరయ్యారు.




NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# జమిలి ఎన్నికలు సమాఖ్య విధానానికి విరుద్ధం

నరేంద్ర మోడీ ప్రభుత్వం కొన్నేళ్లుగా చెబుతూ వస్తున్న 'ఒకే దేశం–ఒకే ఎన్నిక' ప్రతిపాదనపై మరో అడుగు ముందుకు వేసింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలోని కమిటీ ఈ ప్రతిపాదనపై ఇచ్చిన నివేదికను కేంద్ర మంత్రివర్గం లాంఛనంగా ఆమోదించడంతో దేశవ్యాప్త చర్చ ప్రారంభమైంది. 2014లో తొలిసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గత దశాబ్ద కాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత ప్రజల భిన్నత్వ, బహుళత్వ సంస్కృతిపై దాడి ప్రారంభించింది. దేశంలో ఒకే మతం వుండాలని, ఒకే రకమైన పన్ను వుండాలని, ఒకే రకమైన తిండి తినాలని, ఒకే రకమైన సంస్కృతి, భాష ఉండాలని చేస్తున్న దాడులలో భాగంగా ఇప్పుడు 'ఒకే ఎన్నికలు' ఉండాలని కేంద్ర కేబినెట్ ఆమోదించింది. 2022 డిసెంబర్‌లో జాతీయ లా కమిషన్ ఓ ధర్మ సందేహాన్ని వెలిబుచ్చింది. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ మౌలిక నిర్మాణానికి, సమాఖ్య రాజ్యపాలనా పద్ధతికి భంగకరం కావచ్చని పేర్కొన్నది. దీనికి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఎటువంటి సమాధానం చెప్పలేదు. జమిలి ఎన్నికలు జరపాలని కేంద్ర కేబినెట్ ఆమోదించటాన్ని ముఖ్యమైన రాజకీయ పార్టీలు, ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు,




రాజ్యాంగవాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

### రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సులు

జమిలి ఎన్నికల కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాయకత్వంలో ఓ కమిటీని నియమించింది. ఈ కమిటీ 18 వేల పేజీల నివేదికను రాష్ట్రపతికి సమర్పించింది. దేశంలో 47 రాజకీయ పార్టీలలో 32 పార్టీలు జమిలి ఎన్నికలకు అనుకూలంగా ఉన్నాయని తెలిపింది. ఈ కమిటీ 2029 నాటికి రాజ్యాంగంలో 5 ఆర్టికల్స్ సవరణ చేసి జమిలి ఎన్నికలు నిర్వహించవచ్చని తెలిపింది. 7 దేశాలలో జమిలి ఎన్నికల గురించి అధ్యయనం చేశామని పేర్కొంది. కానీ స్వీడన్, జర్మనీ, బెల్జియం వంటి దేశాలలో అమలులో ఉన్న నైష్పత్తిక ప్రాతినిధ్య విధానం గురించి కమిటీ పేర్కొనలేదు. కోవింద్ కమిటీ 10 కీలక సిఫార్సులు చేసింది. తొలి దశలో లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని, రెండో దశలో కార్పొరేషన్లకు, మునిసిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు, పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని పేర్కొంది. స్థానిక సంస్థల ఎన్నికలు లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు జరిగిన 100 రోజుల్లోగా పూర్తి చేయాలని చెప్పింది. జాతీయ ఎన్నికల సంఘం రాష్ట్ర ఎన్నికల సంఘాలతో కలిసి ఒకే ఫొటో గుర్తింపు కార్డును జారీ చేయాలని పేర్కొంది.

### రాజ్యాంగ సవరణలు

జమిలి ఎన్నికలు అమలులోకి రావటానికి కనీసం 6 రాజ్యాంగ సవరణలు చేయవలసి ఉంటుందని రామ్‌నాథ్ కోవింద్ కమిటీ పేర్కొన్నది. దేశంలో వివిధ ఎన్నికల నిర్వహణ తీరుతెన్నులు, మార్గదర్శకాలను నిర్దేశించిన 1951 ప్రజాప్రాతినిధ్య చట్టానికి సవరణలు చేయడంతో పాటు కనీసం 6 కీలక రాజ్యాంగ సవరణలు చేయవలసి ఉంటుంది. లోక్‌సభ, రాజ్యసభ కాల పరిమితిని నిర్ణయించే 83వ ఆర్టికల్, రాష్ట్రాల శాసనసభల కాలపరిమితిని నిర్ణయించే 172వ ఆర్టికల్, ఎన్నికల కమిషన్ అధికారాలకు సంబంధించిన 324వ ఆర్టికల్ సవరణ చేయాలి. వీటితో పాటు స్థానిక సంస్థలకు సంబంధించిన ఆర్టికల్ 243–కె, 243–జడ్.ఏ లను కూడా సవరించవలసి ఉంటుంది. ఇవన్నీ జరగాలంటే రాజ్యాంగ సవరణలను రాజ్యసభ, లోక్‌సభ లలో 2 బై 3వ వంతు మెజారిటీతో ఆమోదించాలి. ప్రస్తుతం రెండు సభలలో బిజెపికి ఉన్న బలంతో అది సాధ్యం కాదు. ఇతర పార్టీల మద్దతు కూడగట్టవలసి ఉంటుంది. దీనితో పాటు స్థానిక సంస్థల రాజ్యాంగ సవరణలకు సగం రాష్ట్రాల శాసనసభలు కూడా ఆమోదించాలి. బిజెపి మిత్రపక్షాలు అంగీకరిస్తేనే ఇది సాధ్యమౌతుంది.

### నరేంద్ర మోడీ ప్రభుత్వ వాదనలు

జమిలి ఎన్నికల గురించి 2024 ఎన్నికలకు ముందే కేంద్రం చెప్పిందని, 2047 కల్లా భారత దేశాన్ని 'వికసిత్ భారతదేశం'గా అభివృద్ధి చేయటానికి కేంద్రం ప్రయత్నిస్తున్నదని కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ చెప్పారు. హోం మంత్రి అమిత్ షా, నరేంద్ర మోడీ 3.0 పాలనా కాలంలోనే జమిలి ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. లోక్‌సభకు, శాసనసభలకు ఒకేసారి జమిలి ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాధనం ఖర్చు తగ్గుతుందని, అభివృద్ధిపై దృష్టి సారించవచ్చని, శాంత్రిభద్రతల సమస్యలు తగ్గిపోతాయని వారు వాదనలు చేస్తున్నారు. 2024–25లో భారత దేశ స్థూల దేశీయోత్పత్తి నాలుగు లక్షల కోట్ల డాలర్లు దాటిపోతుందని, జిడిపిలో జపాన్‌ను అధిగమించి అతి త్వరలో మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని డాంబికాలు పలుకుతున్న కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికల ఖర్చు ఏపాటిది?

# ఫిజిక్స్‌వాలాకు రూ.1750 కోట్ల నిధులు

**బెంగళూరు :**

ఎడ్‌టెక్ సంస్థ ఫిజిక్స్‌వాలా (పిడబ్ల్యు) 210 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.1750 కోట్లు) నిధులు సమీకరించినట్లు శుక్రవారం ప్రకటించింది. సిరీస్ బి ఫండింగ్ రౌండ్‌లో ఈ నిధులను సమీకరించినట్లు వెల్లడించింది. దీంతో సంస్థ విలువ 2.8 బిలియన్ డాలర్లు (రూ.23,383 కోట్లు)కు చేరినట్లు తెలిపింది. తాజా ఫండింగ్ రౌండ్‌లో ప్రస్తుత పెట్టుబడిదారులు జిఎస్‌వి, వెస్ట్‌బ్రిడ్జ్‌లు మద్దతును కొనసాగించగా.. హార్న్‌బిల్ కాపిటల్, లైట్‌స్పీడ్ వెంచర్ భాగస్వాముల నుంచి మద్దతు లభించిందని ఆ సంస్థ సిఇఒ అలఖ్ పాండే తెలిపారు.

# సెన్సెక్స్ ఏ84వేలు

**ముంబయి :**

దేశీయ స్టాక్ మార్కెట్లు నూతన మైలురాయిని నమోదు చేశాయి. సెన్సెక్స్ తొలిసారిగా 84 వేలు, నిఫ్టీ 25,800 పాయింట్ల మార్క్‌ను దాటాయి. శుక్రవారం బిఎస్‌ఇ సెన్సెక్స్ 1359.51 పాయింట్లు లేదా 1.63 శాతం ఎగిసి 84,544కి చేరింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 375 పాయింట్లు లేదా 1.48 శాతం పెరిగి 25,791 వద్ద ముగిసింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ నాలుగు సంవత్సరాల తర్వాత వడ్డీ రేట్లను తగ్గించింది. దీంతో మార్కెట్లకు కొత్త ఉత్సాహం లభించింది. ఈ క్రమంలో గురువారం అమెరికా మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. ఆ ప్రభావం భారత మార్కెట్లపై పడింది. నిఫ్టీ 50లో 44 షేర్లు లాభపడ్డాయి. ఎంఅండ్‌ఎం, ఐసిఐసిఐ బ్యాంక్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, ఎలఅండ్‌టి, కోల్ ఇండియా షేర్లు అత్యధికంగా 5.3 శాతం పెరిగాయి. మరోవైపు గ్రాసిం ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి షేర్లు నష్టాలను చవి చూశాయి. బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్క శాతం చొప్పున పెరిగాయి.



# అదానీపై స్విస్ సీరియస్ విచారణ..!

### మెగా మనీలాండరింగ్‌పై దృష్టి
### మోసం చేస్తే ఐదేళ్ల వరకు శిక్ష

**న్యూఢిల్లీ :**

స్విస్ బ్యాంక్ అకౌంట్లలో అదానీ మెగా



మనీలాండరింగ్ సొమ్ముపై అక్కడి ప్రభుత్వ రెగ్యులేటరీ సంస్థలు సీరియస్‌గా విచారణ జరుపుతున్నాయని సమాచారం. ఈ కేసుపై స్విస్ అటార్నీ జనరల్ కార్యాలయం (ఒఎజి) దృష్టి సారించిందని ది వైర్ ఓ కథనంలో తెలిపింది. స్విస్ బ్యాంక్ అకౌంట్లలో అదానీకి ఉన్న 31 కోట్ల డాలర్ల (దాదాపు రూ.2600 కోట్లు) సొమ్మును అక్కడి ప్రభుత్వ అధికారులు సీజ్ చేశారని సెప్టెంబర్ 12న అమెరికన్ రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్ వెల్లడించింది. అదానీ గ్రూపు మనీలాండరింగ్‌కు పాల్పడిందని తెలిపింది. కాగా.. భారత్‌కు చెందిన ఒక గ్రూపు మెగా మనీలాండరింగ్‌కు సంబంధించి విచారణ జరుగుతుందని.. దీనిపై స్విస్ అటర్జీ జనరల్ పలువురిని ప్రశ్నించినట్లు తెలుస్తోంది.

ఆ సంస్థ పేరును ప్రత్యేకంగా వెల్లడించలేదు. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) ప్రకారం అది అదానీ గ్రూపునకు సంబంధించినదని సమాచారం. ఈ కేసులో విచారించిన లేదా పాల్గొన్న, పాల్గొనని వారి పేర్లను వెల్లడించడానికి ఒఎజి ఆసక్తి చూపలేదు. 2023 జులై 20 నాడు ఫెడరల్ క్రిమినల్‌కోర్టు (ఎఫ్‌సిసి) నిర్ణయం ప్రకారం.. అటర్నీ జనరల్ ఆఫ్ స్విట్జర్లాంట్ జెనీవా నుంచి క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించింది. ప్రస్తుతం పత్రాల ఫోర్జరీ (ఆర్ట్.305బిఐఎస్ పేరస్.1అండ్2 ఎస్‌సిసి). తీవ్రమైన మనీలాండరింగ్ (ఆర్ట్. 305బిస్ పేరస్ 1,2 ఎస్‌సిసి)పై పరిశోధనలు కొనసాగుతున్నాయి. విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఇంతకు మించిన సమాచారాన్ని వెల్లడించలేమని ఆ వర్గాలు పేర్కొన్నాయి. స్విస్ క్రిమినల్ కోడ్ ఆర్టికల్ 251 ప్రకారం.. "తప్పుడు లేదా తప్పుడు పత్రాలతో మోసగించడానికి ఉపయోగించినట్లయితే.. ఐదేళ్ల వరకు శిక్ష, జరిమానా విధించబడుతుంది." ఆర్టికల్ 305బిఐఎస్ 1.11 ప్రకారం ఉద్దేశ్యపూర్వకంగా మోసానికి పాల్పడితే వారి ఆస్తులను జప్తు చేయడం లేదా మూడు సంవత్సరాల వరకు శిక్ష పడనుంది." అని స్విస్ చట్టాలు చెబుతున్నాయి. మనీలాండరింగ్‌కు పాల్పడిన యజమాని, వ్యక్తి లేదా సంస్థను బయటికి తీసుకురావాలని విచారణ సంస్థలు లక్ష్యంగా పెట్టుకున్నాయని సమాచారం. బివిఐ, మారిషస్, బెర్ముడాల్లో అదానీ స్టాక్స్‌కు చెందిన నిధులను పెట్టుబడిగా పెట్టి మనీలాండరింగ్‌కు పాల్పడిందని ఇటీవల హిండెన్‌బర్గ్ ప్రధానంగా ఆరోపించింది. దీంతో స్విస్ మీడియాలో అదానీ గ్రూప్ చాలా చర్చనీయాంశమైంది. బ్రిటీష్ వర్జిన్ ఐలాండ్స్, మారిషస్, బెర్ముడాలో వివాదాస్పద నిధులలో అదానీ అనుబంధ సంస్థ ఫ్రంట్‌మాన్ ఎలా పెట్టుబడి పెట్టింది అనే దానిపై ప్రాసిక్యూటర్లు సమాచారాన్ని అందించారని హిండెన్‌బర్గ్ వెల్లడించింది. ఈ సమాచారాన్ని స్విస్ క్రిమినల్ కోర్టు రికార్డుల నుండి పొందినట్లు పేర్కొంది. 2021 నాటికే అదానీపై మనీలాండరింగ్, సెక్యూరిటీల ఫోర్జరీ విచారణలో భాగంగా స్విస్ అధికారులు బహుళ స్విస్‌బ్యాంక్ ఖాతాలలో ఈ సొమ్మును స్తంభింపజేసినట్లు వెల్లడించింది. అదానీ గ్రూప్‌నకు సంబంధించిన ఈ మనీలాండరింగ్ కేసు చాలా తీవ్రమైందని హిండెన్‌బర్గ్ తన నివేదికలో పేర్కొన్న విషయం తెలిసిందే.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# మారుతి సుజుకి సరికొత్త వాగనర్ వాల్ట్జ్




**న్యూఢిల్లీ :**

దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి కొత్తగా వాగనర్ వాల్ట్జ్ లిమిటెడ్ ఎడిషన్‌ను ఆవిష్కరించింది. దీని ఎక్స్‌షోరూం ధరను రూ.5.65 లక్షలుగా నిర్ణయించింది. ఇది పెట్రోల్, సిఎన్‌జి వేరియంట్లలో లభిస్తుందని ఆ కంపెనీ తెలిపింది. ఇది లీటర్‌కు 25.19 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందని పేర్కొంది. 1999లో విడుదల చేసిన వాగనోర్ ఇప్పటి వరకు 32,50,000 యూనిట్లను విక్రయించినట్లు ఆ కంపెనీ తెలిపింది.

# ప్రతీ వారంలో రెండు కొత్త అవుట్‌లెట్లు

### పండుగ సీజన్‌లో 35 శాతం డిస్కౌంట్లు
### సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దేవ్ సర్కార్ వెల్లడి

బిజినెస్ బ్యూరో : ప్రముఖ ఫర్నీచర్ ఉత్పత్తుల బ్రాండ్ గోద్రేజ్ ఇంటీరియో రిటైల్ నెట్‌వర్క్‌లో భారీ విస్తరణపై దృష్టి పెట్టింది. శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దేవ్ సర్కార్ మాట్లాడుతూ.. ఈ ఏడాది ప్రతీ వారంలో రెండు చొప్పున కొత్తగా 104 అవుట్‌లెట్లు తెరువాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.వచ్చే మూడేళ్లలో 25 కొత్త షోరూంలు, 150 రిటైల్ అవుట్‌లెట్‌లను అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రస్తుతం దక్షిణాదిలో తమకు 250 పైగా ఛానల్ భాగస్వాములు ఉన్నారన్నారు. దేశ వ్యాప్తంగా 600 పైగా నగరాల్లో తమకు 900 పైగా అవుట్‌లెట్‌లు ఉన్నాయన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు..

### భారతరత్న ఇవ్వాలి : రాజారాంప్రకాష్

### బడుగుల బంధవుడు కొండా లక్ష్మణ్ బాపూజీ



బ్యూరో ఇన్చార్జి( కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

స్వాతంత్ర సమర యోధులు ప్రత్యేక తెలంగాణా తొలి, మలి దశ పోరాట వీరులు బడుగు బలహీన వర్గాల ముద్దు బిడ్డ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12 వ వర్ధంతి శనివారంమహనీయుల స్ఫూర్తివేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ నేతృత్వంలోశనివారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ముందుగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాజారాంప్రకాష్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రస్తుత ఆసిఫాబాద్ జిల్లా తిరియాని ప్రాంతంలో జన్మించారని వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా నుండి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి బిసి నాయకుడుగా ఎదిగారని పేర్కొన్నారు.అంతేకాకుండాప్రత్యేక రాష్ట్రం కోసం కీలక పదవులను వదిలేసిన నిజాయితీకి నిరాడంబరతకు మారుపేరుగా నిలిచి బడుగుల బాంధవుడిగా పేరు తెచ్చుకున్న కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రతి అడుగు ఉద్యమమే.సీమాంధ్ర వలస వాదుల మోసాలపై సమరం చేసిన యోధుడు రాష్ట్ర ఆకాంక్షల ముందు మంత్రి పదవిని గడ్డిపోచతో సమానమని చెప్పడమే కాదు అందు కోసం మంత్రి పదవికి రాజీనామా చేసిన తొలి మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ.తెలంగాణ రాష్ట్రం వచ్చే వరకు తాను ఎలాంటి పదవులను చేపట్టానని ప్రతిజ్ఞ చేసిన ప్రతిభాశాలి ఆయన వృద్ధాప్యంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కావాలని ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర పది రోజుల పాటు దీక్ష చేసి కేంద్ర ప్రభుత్వానికి కదిలించిన యోధుడు.తెలంగాణలో సామాజిక తెలంగాణ రాష్ట్రం కావాలని దళిత బహుజన వర్గాలను చైతన్యం చేసి పోరాటానికి సిద్ధం చేసినటువంటి పోరాట యోధుడు బడుగుల బాంధవుడు సామాజిక పితామహుడు కొండా లక్ష్మణ్ బాపూజీనీ రాజారాంప్రకాష్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో కవి పండితుడు భూరోజు గిరిరాజాచారి,కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ,ప్రజాగాయకుడు బాలెమియా,కళాకారుడు పానుగంటి యేసా ఫ్ ,విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, పరమేశ్వరచారి, మాధవాచారి,సత్యంచారి ,రమేష్ చారి,విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

# కల్తీ నెయ్యితో తిరుమల అపవిత్రం

### ఆలయ సంప్రోక్షణకు టిటిడి నిర్ణయం

### 23 నుంచి 25 వరకు శాంతియాగం నిర్వహణ

### వేదపండితులు, రుత్వికులతో శ్రీవారికి ప్రత్యేక పూజలు

**తిరుమల,**

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరుడి మహా ప్రసాదమైన లడ్డూలో కల్తీ నెయ్యి వాడిన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఆలయాన్ని సంప్రోక్షణ చేయాలని ఇప్పటికే నిర్ణయించిన టీటీడీ ఆ క్రతువులో భాగంగా తొలుత మహా శాంతియాగాన్ని నిర్వహించాలని శనివారం నిర్ణయించింది. మూడు రోజులపాటు ఈ క్రతువు నిర్వహించ నున్నారు. సెప్టెంబర్ 23 నుంచి 25 వరకు శాంతియాగాన్ని జరపనున్నారు. వేదపండితులు, రుత్వికుల నడుమ శ్రీ వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేస్తారు. తిరుమల శ్రీవారి వారి లడ్డూలో వాడకూడని పదార్థాలను వినియోగించిన నేపథ్యంలో లడ్డూలు తయారు చేసే పోటుతో పాటు, నెయ్యి భద్రపరిచిన ప్రదేశాలను సంప్రోక్షణ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ మేరకు పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. టీటీడీ ఈవో, అధికారులతో శుక్రవారం రెండుసార్లు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

# లాభాల వాటాపై భగ్గుమంటున్న "బొగ్గు" బిడ్డలు..

## 33 శాతం ప్రకటన - పంచేది 17శాతమా?

## ఒప్పంద కార్మికుల్లో ఆనందం..






సింగరేణి బొగ్గు కార్మికులకు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన లాభాల వాట శాతం మీద కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేరుకు 33 శాతం ప్రకటించి కేవలం 16.9 శాతం మాత్రమే పంపిణీ చేయనున్నారని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం 2023-24లో కంపనీ 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించింది. 37.500 కోట్ల టర్నోవర్ సాధించినట్లు, దీని మీద కంపనీకి 4701 కోట్ల నిఖర లాభాలు సాధించినట్లు తెలిపారు. ఇందులో 2289 కోట్లు కంపనీ విస్తరణ కోసం కేటాయించి, కార్మికులకు 2412 కోట్లు మీదా 33 శాతం-796 కోట్లు లాభాల వాటా కింద కార్మికులకు (ప్రస్తుతం కంపనిలో 41387 పర్మినెంట్ కార్మికులున్నారు) పంపిణీ చేయనున్నట్లు సి.ఎం ప్రకటించారు. అయితే కార్మికులు ఇక్కడే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ముందెన్నడూ లేని విధంగా నిఖర లాభాలనుంచి కంపనీ విస్తరణ కోసం నిధులు కేటాయించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు?. వచ్చినా మొత్తం లాభలనుంచి 33 శాతం వాటా కింద పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వాస్తవానికి కంపనీ కేవలం 17 శాతం పంచి 33 శాతంగా గొప్పలు చెప్పుకుందని వివరిస్తున్నారు. నిజానికి కార్మికులు 1999 నుంచి లాభాల పొందుతున్న ఎప్పుడూ లాబాలనుంచి కంపనీ విస్తరణ కోసం నిధులు ఆపలేదు. వచ్చినా మొత్తం లాభాల నుంచి ప్రకటించిన శాతం మేరకు వాట %%పంచేది. ఈ సారి ప్రభుత్వం కొత్త విధానాన్ని అవలంబించి విమర్శలకు గురి అవుతుంది. సిఎం రేవంత్ రెడ్డినీ విమర్శిస్తూ కార్మికులు సోషల్ మీడియాలో దుమ్మెత్తి పోస్తున్నారు. ప్రస్తుతం ప్రకటించిన వాటా ప్రకారం ప్రతి కార్మీకునికి సగటున లక్ష 90 వేల వరకు రావచ్చు. కానీ మొత్తం లాభాల్లో నుంచి 33 శాతం పంచితే సుమారు 3 లక్షల 50 వేలకు పైగా వస్తాయని కార్మికులు వివరిస్తున్నారు.

## గత ఏడాది ఏమి జరిగింది

గత ఆర్థిక సంవత్సరం (2022-23)లో కంపనీ 2184 లాభాలను సాధించగా ఇందులో 32 శాతంగా 711 కోట్లను బోనేష్ గా పంచింది. ఈ ఏడాది 4701 కోట్ల లాభం రాగ గతంలో కంటే ఒక్క శాతం ( 33 శాతం) అదనంగా పెరిగిన 796 కోట్లు పంచడం ఏమిటని? ప్రశ్నిస్తున్నారు. కేవలం 85 కోట్లు మాత్రమే గత ఏడాది కంటే అదనంగా పంచుతున్నారని కార్మికులు నిట్టూర్చుతున్నారు. కొల్ బెల్ట్ ప్రాంతంలో ఎం ఎల్ ఏ లుగా అందరినీ కాంగ్రెస్ వారిని గెలిపిస్తే ప్రభుత్వం తమకు ఇచ్చే కానుకా ఇదా ? అని కార్మికులు అవేదన చెందుతున్నారు. అంతేకాకుండా 2011 ఏడాది సంఘనను ఉదహరిస్తున్నారు. ఆ ఏడాది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం 16 శాతంను లాభాల వాటాగా పంపిణీ చేసింది. ఆ ఏడాది కంపనికి 351 కోట్ల లాభం రాగ 16 శాతం వాటా కింద 56.16 కోట్లను బోనస్ గా ఇచ్చింది. మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అదే 16 శాతం మాత్రమే ఇవ్వనున్నట్లు ప్రకటించిందని కార్మికులు వాపోతున్నారు. అంతే కాకుండా అప్పుడు వచ్చినా లాభాల నుంచి" డిఫర్" టాక్స్ మినహించిన ప్రభుత్వం ఇప్పుడు సంస్థ విస్తరణ కోసమని లాభాల్లో కోత విదిస్తున్నదది కార్మికులు విమర్శిస్తున్నారు. ఎప్పుడూ వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాధని ఆవేదన చెంతున్నారు.

## కాంట్రాక్టు కార్మికుల్లో ఆనందం

ఒకవైపు పర్మినెంట్ కార్మికుల్లో నిరసన వ్యక్తం అవుతుండగా మరో వైపు కాంట్రాక్టు కార్మికుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గుర్తింపు కార్మిక సంగం నాకుడు సీతారామయ్యకు కృతజ్ఞతలు వ్యక్త పరుస్తున్నారు. ఈ సారి ఈ కార్మికులకు 5 వేల చొప్పున దసరా బోనస్ గా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. కంపనీలో సుమారు 25 వేలకు పైగా కాంట్రాక్టు కార్మికులు ఉన్నారు. వీరికి ఒక కొత్త హక్కుపుట్టింది.1999లో ఏ ఐ టి యు సి గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్నప్పుడు కార్మికులకు లాభాల హక్కు సాధించింది. మళ్ళీ ఏ ఐ టీ యు సి గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు కాంట్రాక్ట్ కార్మికులకు దసరా బోనేస్ హక్కును సాధించింది. ప్రస్తుతం 5 వెలతో ప్రారంభమైన ఈ హక్కు భవిష్యత్ లో పెరిగే అవకాశం ఉంది. మొత్తానికి కాంట్రాక్ట్ కార్మికులు ఆనందంతో ఉన్నారు.



పోతుల పరంధాం కుమార్
సీనియర్ జర్నలిస్టు
9705346713

# కాంట్రాక్టు కార్మికులకు కాంగ్రెస్ అభయహస్తం..

## కార్మికుల నిర్బంధానికి కారకుడు బాల్క..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్:

సింగరేణి కోల్ బెల్ట్ వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు శుక్రవారం అభయహస్తం అందించింది కాంగ్రెస్ ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి సంస్థ అధినేత బలరామ్ లు కాంట్రాక్టు కార్మికులను గుర్తించిన తీరుకు కార్మికులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ మాట్లాడారు. తెరాస ప్రభుత్వంలో 650000 పైగా ఉన్న కార్మికుల సంఖ్య అనంతరం ప్రవేశపెట్టిన కారుణ్య నియామకాలతో కార్మికుల సంఖ్య పెరగడం అటుంచితే నలభై వెయ్యిలకు చేరి తగ్గుముఖం పట్టడం కనిపిస్తుంది. గడిచిన రెండు దశాబ్దాలుగా సంస్థలో ప్రవేట్ రంగానికి ఎర్ర తివాచీలు పరిచి ప్రభుత్వాలు స్వాగతం పలకడంతో కాంట్రాక్టు కార్మికులు, పూర్తి స్థాయిలో భద్రత లేని ఉద్యోగుల సంఖ్య క్రమేణా పెరుగుతోంది. రెండు దశాబ్దాల క్రితం ఇరవై 20000, 30000 ముప్పై వెయ్యిలతో కాంట్రాక్టర్లు వద్ద పనులు కొనుగోలు చేసుకున్నారు కార్మికులు. కాలక్రమేణా కోల్ బెల్ట్ లో చోటుచేసుకున్న పేదరికం, నిరుద్యోగం, నిస్సహాయత, కార్మిక సంఘాల అవినీతి, అసంఘటిత శక్తుల అవినీతి విలయతాండవం కారణంగా నేడు రెండే లక్షల రూపాయలతో పనులు కొనుగోలు చేసుకునే దుస్థితి బెల్ట్ ప్రజలకు ఏర్పడిందనేది బహిరంగ విషయం. శుక్రవారం ప్రభుత్వ ప్రకటన మేరకు కాంట్రాక్టు కార్మికుల సంఖ్య సుమారు 25000కు పైగా ఉంటుందని పేర్కొన్నారు. దశాబ్దాల కాలంగా తమ హక్కుల కోసం పోరాడుతున్న కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి సంస్థ పరంగా కొంత మేలు జరుగుతుందనేది కనిపిస్తుంది. సింగరేణి చరిత్రలో మొదటిసారి కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా నుండి 5000 రూపాయలను సంస్థ ఇవ్వడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల పాలనకు ప్రతీక అంటూ కార్మికులు పేర్కొన్నారు.



## కార్మికుల నిర్బంధానికి కారకుడు బాల్క.

సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారడంలో ప్రభుత్వాల అనవసర జోక్యం కొంత కారణంగా కనిపిస్తే కార్మిక సంఘాలను మించిన మరికొన్ని కార్మిక సంఘాల ముసుగులో వ్యాపార సంఘాల మహా పాపం లేకపోలేదు. అవినీతి కార్యకలాపాలకు పాల్పడే కొందరు కార్మిక సంఘాల నేతలు తమ అవసరం కోసం కార్మికుల హక్కులను యాజమాన్యం కళ్లకింద పెట్టిన ఘటనలు ఉన్నాయి. సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం 2022 సెప్టెంబర్ నెలలో కాంట్రాక్టు కార్మికులు తమ హక్కుల కోసం ఉద్యమించారు. బెల్ట్ వ్యాప్తంగా కార్మికులు విధులు బహిష్కరించి సుమారు తమ డిమాండ్లను పరిష్కరించాలని పద్దెనిమిది రోజుల నుంచి నెల రోజుల వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. యాజమాన్యం నుంచి స్పందన లేకపోవడం అప్పటి ప్రభుత్వం పట్టించుకోకుండా ఉండటంతో ఒక్క రోజు బెల్ట్ నియోజకవర్గంలోని శ్యాసనసభ్యుల క్యాంప్ కార్యాలయాలను విడతల వారిగా ముట్టడికి రహస్యంగా పిలుపునిచ్చారు. అందులో భాగంగా మందమర్రి కేంద్రంగా అప్పట్లో బాల్క సుమన్ ఉపయోగించుకున్న బి1 క్వటర్ ముట్టడికి ప్రయత్నించిన కాంట్రాక్టు కార్మికులపై సుమన్ ఆదేశాలతో పోలీసులు విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో కష్టం చేసే కార్మికులను కార్మిక






వాడల గుండా పోలీసులు పరిగేతించి అక్రమ అరెస్ట్ లు చేసి వివిధ పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. అప్పటివరకు కార్మికులకు అండగా నిలిచిన కార్మిక సంఘాలు ఒకరు ఒక్కరుగా పక్కకు జరగడం జరిగింది. ఈ ఘటనను సీరియస్ గా తీసుకున్న కోల్ బెల్ట్ ప్రజలు కన్నెర్ర చేసి బెల్ట్ వ్యాప్తంగా తెరాసను తుడిచిపెట్టారని అన్నారు..

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
ఆదివారం
22-09-2024




# చిట్యాలఐలమ్మ జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకుందాం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 21.

చిట్యాల ఐలమ్మ జయంతిని ఈనెల 26వ తేదీన గురువారము రాష్ట్రవ్యాప్తంగామనమంతా ఘనంగా జరుపుకుందాం, అని రజక విద్య సేవ సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్%ය% తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి. శంకర్.శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం,వీరనారి తెలంగాణ తల్లి సాయుధ పోరాట యోధురాలు చిట్యాల. ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. సెప్టెంబర్ నెల 26వ తేదీన గురువారం రోజున తెలంగాణ సాయుధ పోరాటా పత్రిక వీరనారిసాకలి.ఐలమ్మ.129 వ జయంతి కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్%ය% తెలంగాణ రాష్ట్రాలలో లోని అన్ని గ్రామాల నుండి రాష్ట్ర స్థాయి వరకురజక కులస్తులు, రజక విద్యా సేవా సంక్షేమ సంఘం సభ్యులు,ప్రజలు అందరూఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర కమిటీ తరపున జరుపుకోవాలని,రజక విద్యాసేవ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్,%ය% తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి. శంకర్ సెల్ నెంబర్ 8096646072, /630433529 శనివారము ప్రకటనలో తెలిపారు.

# నూతన డిఎస్పిని కలిసిన ఫరంఫర్ ఆర్టిఐ కార్యవర్గ సభ్యులు





ఎమ్మిగనూరు నీలగిరి వార్త (21 సెప్టెంబర్)

ఎమ్మిగనూరు పట్టణం నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఎస్పి ఉపేందర్ బాబును ఫరంఫర్ ఆర్టిఐ యాక్ట్ జిల్లా అధ్యక్షులు జేపీ యల్లప్ప ఆధ్వర్యంలో డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు అలాగే రూరల్ సర్కిల్ సీఐ బీవీ విక్రమ సింహను కలిసి పూలమాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఫరంఫర్ ఆర్టిఐ సభ్యులు ఎమ్మిగనూరు అధ్యక్షులు అనందరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ.తిమ్మన్న,ఏ.శిఖామణి, కోడుమూరు నియోజకవర్గ అధ్యక్షులు పి.జోజి,సి బెళగల్ మండల అధ్యక్షులు బుడ్డన్న,యాక్టివ్ మెంబర్లు లింగన్న,యువరాజు,వీరకుమార్ లు పాల్గొన్నారు.

# మన మంచి ప్రభుత్వం, స్టిక్కర్లు, ఇంటింటికి అతికించే కార్యక్రమం




పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 21.

పెద్దదోర్నాల మండలం,దోర్నాల మేజర్ పంచాయితీ కార్యదర్శి మోహన్ రావు ఆధ్వర్యంలో దోర్నాల గాంధీ బజారులో మన మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా శనివారము కూటమి నాయకులు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు. సుధాకర్ రెడ్డి, రావి క్రింది. సుబ్బ రత్నం ,జనసేన మండల కన్వీనర్.కేతి.వెంకట మురళి,శివ నాయక్,గుర్రాల. ప్రసాదు, కడిమెట్ల. శ్రీనివాస యాదవ్,ఏడుకొండలు, రంగనాయకులు. ఇంటింటికి తిరిగి మన మంచి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకొని రాష్ట్రములో కూటమి ప్రభుత్వము చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రజలకు వివరించి. ఇంటింటికి పాంప్లెట్లు,స్టిక్కర్లు, అతికించడం జరి గింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు, ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతిగృహాల పనితీరు మెరుగుపడాలి

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ నియోజక వర్గంలో ఉన్న సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరుపై నేడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద నియోజక వర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల నిర్వహణపై శనివారం దేవరకొండ బాలు నాయక్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు.గడిచిన మూడేండ్ల నుంచి పదో తరగతి పరీక్షల్లో సాధించిన ఉత్తీర్ణత శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. మండల ప్రత్యేకాధికారులు హాస్టళ్లను తనిఖీ చేసిన సమయంలో గమనిం చిన లోటుపాట్లను ప్రస్తావిస్తూ వాటిని చక్కదిద్దుకోవాలని సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యాబోధన, సరైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు.ఆకస్మిక తనిఖీ చేపట్టి ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ లు,ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

# ఏడు నెలల నుండి జీతాలు లేక అల్లాడుతున్న పారిశుద్ధ్య కార్మికులు

## జీతాలు ఇవ్వమని ఎరిక్షన్ బాబు చెప్పిన పట్టించుకోని గ్రామ పంచాయితీ పంచాయతీ అధికారులు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 21.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం,దోర్నాల మేజర్ పంచాయతీలో 25 మంది పారిద్య కార్మికులు .( దోర్నాల పట్నంలోని రోడ్లమీద ఉన్న చెత్తను తొలగిస్తున్న కార్మికులు) పనిచేస్తున్నారు. వీరికి 7నుండి నెలల నుండి పంచాయతీ అధికారులు జీతాలు ఇవ్వకపోవడంతో,అన్నము రామచంద్ర అంటూ అల్లాడుతున్నారు. నిత్యవసర వస్తువులు కొనేందుకు డబ్బులు లేక, బియ్యము తదితర వస్తువులు కొనేందుకు, పిల్లలకు స్కూళ్లకు ఫీజులు కట్టకపోవడంతో, ప్రైవేట్ స్కూలు యజమాన్యం చదువుకునే చిన్న పిల్లలను తిరిగి ఇంటికి పంపుతున్నారు.వంట వండుకునేందుకు నిత్యవసర వస్తువు లేక, పిల్లల ఫీజులు కట్టలేక,పాలు కూరగాయలు తదితర వస్తువులను కొనలేక,అల్లాడుతున్నామని,కార్మికుల బాధదేవుడి ఎరుగు, 20-9-2024 తేదీన గురువారము దోర్నాల మేజర్ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఇది మంచి ప్రభుత్వము 100 రోజులు పూర్తి ఆయన సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామసభ జరిగింది. ఈ సభకు ముఖ్య. తిధులుగా హాజరైన ఎమ్మెల్సీ పి అశోక్ బాబు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ



టిడిపి ఇన్చార్జి గూడూరి. ఎరిక్షన్ బాబుకు ఏడు నెలల జీతాలు ఇవ్వలేదని పంచాయతీ కార్మికులు మొరపెట్టుకున్నారు. స్పందించిన ఎరిక్షన్ బాబు మేజర్ పంచాయితీ కార్యదర్శి మోహన్ రావుకు వెంటనే 7 నెల జీతాలు పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వమని ఆదేశించారు. ఎరిక్షన్ బాబు చెప్పిన, అధికారులు లెక్కచేయకుండా జీతాలు ఇవ్వలేదు. దీంతో,21-9-2024 తేదీన శనివారము దోర్నాల మేజర్ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు పనిలోనికి వెళ్లకుండా పనులు నిలిపివేశారు .( డ్యూటీ) దోర్నాల లోని రోడ్లపైన,బజార్లలో,ఇళ్ళ ముందు, ఎక్కడి చెత్త, అక్కడే, ఎక్కడ చూసినా, ఏ బజారు చూసిన చెత్త చెదారము కుప్పలు కుప్పలుగా పడి ఉన్నాయి, శ్రీశైలం వెళ్లే భక్తులు ముక్కులు మూసుకొని, ఇది ఏమిట్రాఅని అనుకుంటున్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఉదయము ఐదు గంటల నుండి సాయంత్రం వరకు 6 గంటల వరకు పంచాయతీ కార్యాలయం ముందే కూర్చున్నారు. కావున సంబంధ అధికారులు స్పందించి పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని కోరుతున్నారు.

# జడ్పీ హైస్కూల్లో విజిలెన్స్ తనిఖీ తిరుమలపాలెం

ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతి నిది

ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు డాక్టర్ వంటిపల్లి విజయకృష్ణ పరిశీలించారు ఉదయం ఉన్నత పాఠశాలకు చేరుకుని తొలుత మధ్యాహ్న భోజన పథకాన్ని వినియోగించుకుంటున్న విద్యార్థుల సంఖ్య తదితర వివరాలు ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.వంటశాలను చేరుకుని అక్కడి వసతులను వంటకాలను పరిశీలించారు సిబ్బంది అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.మంచినీటి సదుపాయాలను పరిశీలించారు భోజన వితరణ జరిగే వరకు అక్కడే ఉండి విధానాన్ని గమనించారు విద్యార్థులతో విడివిడిగా ముచ్చటించి పథకం అమలు తీరు ఆహార నాణ్యత రుచి మెనూ అమలు నీటి లభ్యత పరిశుభ్రత తదితర అంశాలపై విద్యార్థుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందిస్తే వారు



ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంటారని చదువులో రాణిస్తారనే సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకుని ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని అమలులో ఎటువంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు విజయకృష్ణ సూచించారు



పాఠశాలలో నీటి శుద్ధి యంత్ర సామగ్రి అన్నీ ఉన్నప్పటికీ వినియోగంలో లేకపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.సాధ్యమైనంత త్వరగా వినియోగంలోకి తీసుకు వచ్చే ప్రయత్నం చేయాలని సిబ్బందిని కోరారు అన్ని వివరాలతో నివేదికను జిల్లా కలెక్టర్‌కి అందజేస్తానని విజయకృష్ణ తెలిపారు.

# వంట నూనె లీటర్ ప్యాకెట్ పై రూ. 20పైనే పెరుగుదల

- ఇప్పట్లో ధరలు తగ్గుబంటున్న వ్యాపారులు
- విలవిలలాడుతున్న మధ్యతరగతి సామాన్య మహిళలు ప్రజలు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 21.

పెద్ద దోర్నాల మండలంలో వంట నూనె ధరలు చుక్కలు అంటుతున్నవి.ఈ ధరలకు మధ్యతరగతి సామాన్య మహిళలు ప్రజలు విలవిలాడిపోతున్నారు.వంట నూనె కొనలేక, పిండి వంటలు చేసుకోవాలంటే, నూనె కొనక తప్పదు.అయితే ఇప్పుడు నూనె ధరలు అధికంగా పెరగడంతో నూనె కొనలేక,పిండి వంటలు చేసుకోలేక మహిళలుఅనేక ఇబ్బందులు పడుతున్నారు.వంట నూనె లేకుండా ఆహార పదార్థాలు తయారు చేయడం కష్టతరమే. రుచికి సలసల కాగే నూనె వంటతో పాటు ఉండాల్సిందే. రిఫైండ్ వంటి నూనెల పై గతంలో ఎలాంటి పన్ను లేదు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా నూనెపై దిగుమతి సుంకాన్ని పెంచడంతో గతంలో కొన్ని రోజులుగా నిలకడగా ఉన్న ధరలు,ఈనెల 13వ తేదీ నుండి ఒక్కసారిగా లీటర్ 20 రూపాయలు నుండి 30 రూపాయల వరకు పెరిగాయి.ఈ ప్రభావముతో ఎక్కువగా సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఉపయోగించే పామాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్,ధరలుమంట మండుతున్నాయి. దీంతో సామాన్యుడి బడ్జెట్ గాడి తప్పింది. పామాయిల్ లీటర్ ప్యాకెట్ ధర గతములో 95 రూపాయలు ఉండగా, ఇప్పుడు 120




రూపాయలకు చేరుకుంది. సన్ ఫ్లవర్ ఆయిల్ గతంలో ప్యాకెట్ 120 రూపాయలు ఉండగా, ప్రస్తుతం 150 రూపాయలు పెరిగింది. వేరుశనగ నూనె గతములో 110 రూపాయలు




ఉండగా, ఇప్పుడు 160 రూపాయలకు పెరిగింది.ఇప్పుడు సామాన్య,మధ్యతరగతి ప్రజలు వంట నూనెను కొనాలంటే భయపడుతున్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సన్మానించిన నాయిబ్రాహ్మణ సేవా సంఘం

ఎల్బీనగర్ నీలగిరి వార్త( సెప్టెంబరు 21)

శనివారము నాడు,క్యూ న్యూస్ అధిపతి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయి బ్రాహ్మణుల పుట్టు పూర్వము,వారి పూర్వీకులైన నందవంశీయుల చరిత్ర వారి పరిపాలన గురించి, ఇప్పుడు మన కులస్తులు పరిపాలించుచున్న రాజకీయ నాయకుల చరిత్ర గురించి క్లుప్తముగా తన క్యూ న్యూస్ స్టూడియోలో మనకు అర్థమయ్యే విధంగా వివరించడం జరిగింది. మన కులస్తులు సమిష్టిగా కృషి చేస్తే ఎలాంటి ఫలితము వస్తుందో కూడా వివరించినందుకు మన పూర్వపు నంద రాజవంశీయులు, చక్రవర్తులుగా ఎలా అయ్యారని మనం కూడా ఆ విధముగా రాజకీయంగా ఎదగాలంటే వారి గురించి మన పూర్వీకుల గురించి ఒకసారి ఆలోచించి వారు చేసిన త్యాగాల ఫలితముగా మన కులస్తులు పోరాడాలని రాజకీయంగా ఎదగాలని అని పదవులు అనుభవించాలని కోరుకున్న వ్యక్తి తీన్మార్ మల్లన్న ,బీసీ కులాలు బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి రాజకీయంగా ఎదుగుదలకు ఎల్లవేళలా కృషి చేస్తున్న తీన్మార్ మల్లన్నని వారి క్యూ న్యూస్ స్టూడియోలో శనివారం తెలంగాణ నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు రాచమళ్ళ బాలకృష్ణ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నాయి బ్రాహ్మణ సేవా సంఘ వ్యవస్థాపక సీనియర్ నాయకులు ఆమంచ అంజయ్య



సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమమునకు రాష్ట్ర ఉపాధ్యక్షులు,జె, రమేష్ జె,వెంకటేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, అనందాస్, చంద్రశేఖర్, ఎల్బీనగర్ నూతన అధ్యక్షులు, మంకాల, శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్, డి, కుమార్ యం,సురేష్ కుమార్ వి, గోవర్ధన్, జి మధు, జే, తిరుపతయ్య, డాక్టర్ శ్రీనివాస్, తిరుమలేష్ మాంకాల శ్రీనాథ్, ఎం ప్రసాద్ ఎన్, శివకుమార్ ఎం, జగదీష్,జే,సత్యనారాయణ కే, శ్రీశైలం, ఏ, జగన్,మరియు కులం నాయకులు ఆదిక సంఖ్యలో సన్మాన కార్యక్రమము లో పాల్గొని విజయవంతము చేసినందుకు తోటి కులస్తులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:సెప్టెంబర్ 21:

మెదక్ జిల్లా కేంద్రంలోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొండా లక్ష్మణ్ కాంస్య విగ్రహానికి పద్మశాలి సంఘం నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి,కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మెదక్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యాకల జయ రాములు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవిత కాలంలో సహకార సంఘాలు స్థాపించి, 97వ ఏటా డిల్లీలో ఎముకలు కొరికే చలిలో సైతం నిరాహారదీ క్షకు పూనుకున్నాడని కొనియాడారు. తెలంగాణా కోసం తన నివాసం జల దృశ్యం తెలంగాణ తొలి తరం స్వాతంత్ర సమర యోధుడు పార్టీకి అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.ముఖ్యమంత్రి పదవి అవకాశం వచ్చినప్పటికీ వదిలి పెట్టి తెలంగాణా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నవిషయాన్ని ఆయన గుర్తు చేశారు.తెలంగాణా కోసం తన జీవితాన్ని పణంగా పెట్టి మంచి మంచి పదవులు వదులుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ళ విశ్వనాథం,మెదక్ పట్టం 29వ వార్డు కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి కృష్ణ,మెదక్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చెన్న రాంచంద్రం,ఉపాధ్యక్షుడు తుమ్మల లక్ష్మీనారాయణ, గుండు రమేష్,పట్టణ యూత్ అధ్యక్షులు కూచన శ్రీధర్,జిల్లా ఫొటో గ్రాఫర్స్,అధ్యక్షుడు బిట్ల నర్సింలు, ఎస్.రమేష్,కర్రె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సుల మెయింటెనెన్స్ గురించి అవగాహన సమావేశం నిర్వహిణ

## కె.శ్రీనివాసరెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్ ఆదేశాల మేరకు శనివారం తేదీ 21.09.2024 నాడు పాఠశాల బస్సు యాజమాన్యాలకు మరియు పాఠశాలల ప్రిన్సిపాల్‌లకు స్కూల్ బస్సుల మెయిన్ టెనెన్స్ గురించి అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల బస్సులను తరచూ తనిఖీ చేసుకొని ఎప్పటికప్పుడు తగిన మరమ్మతులు చేసుకోవాలని సూచించడం జరిగింది. ఇట్టి సమావేశంలో స్కూల్ యాజమాన్యం, పాఠశాలల ప్రిన్సిపల్స్, మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్టీసీ మెకానిక్స్ మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారికి ఏఈఓ లు సమస్యలపై వినతి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ విస్తరణాధికారులందరూ తమ ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ విస్తరణాధికారులందరూ తమ సమస్యలు పరిష్కరించాలని జిల్లా వ్యవసాయ అధికారిణి గారికి వినతి పత్రాన్ని ఇవ్వటం జరిగింది. వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని లేనిచో ఈనెల 27 నుంచి ఆందోళన బాట పడతామని విన్నవించటం జరిగింది. ప్రతి 1000 ఎకరాలకు గ్రామ వ్యవసాయ సహాయకుడిని నియమించాలని డిజిటల్ క్రాప్ సర్వే చేసేందుకు అవసరమైన ట్యాబు లేక మొబైల్ ఫోన్ ఇతర అలవెన్సులను సమకూర్చాలని పెండింగ్లో ఉన్న ఇతర సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ విస్తరణాధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీ డి.లక్ష్మణ్ గారు సెక్రెటరీ హేమాజీ గారు ఇతర జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులు అందరూ పాల్గొనడం జరిగింది. జరిగింది వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని లేనిచో ఈనెల 27 నుంచి ఆందోళన బాట పడతామని విన్నవించటం జరిగింది ప్రతి 1000 ఎకరాలకు గ్రామ వ్యవసాయ సహాయకుడిని నియమించాలని డిజిటల్ క్రాప్ సర్వే చేసేందుకు అవసరమైన ట్యాబు లేక మొబైల్ ఫోన్ ఇతర అలవెన్సులను సమకూర్చాలని పెండింగ్ లో ఉన్న ఇతర సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ విస్తరణాధికారుల సంఘం అధ్యక్షుడు డి లక్ష్మణ్ సెక్రెటరీ హేమాజీ ఇతర జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులు అందరూ ఏఈఓ లు ఓపాల్గొనడం జరిగింది.

# మహేష్ కుమార్ గౌడ్‌ని సన్మానం చేసిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు

నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:



గాంధీభవన్లో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నాయకుల సమావేశంలో పిసిసి నూతన అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని సన్మానించిన కామారెడ్డి డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, యూసఫ్ ఆలీ , బీసీ సెల్ చైర్మన్ పుట్నాల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

# మండల క్రీడల ఛాంపియన్ బాణాపురం ప్రభుత్వ పాఠశాల





ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 21.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ముదిగొండ మండల స్థాయి క్రీడల పోటీలు స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ బాణాపురంలో గత మూడు రోజులుగా ఘనంగా నిర్వహించడం జరిగింది. జడ్.పి.హెచ్.ఎస్ బాణాపురం పాఠశాల విద్యార్థులు కబడ్డీ, ఖో -ఖో, వాలీబాల్ క్రీడల్లో పాల్గొని అత్యంత ప్రతిభ చూపి 09 విభాగాల్లో పథకాలు సాధించి ముదిగొండ మండల క్రీడల ఛాంపియన్‌గా నిలవడం జరిగింది.

సీనియర్ గర్ల్స్ ఖో -ఖో - విన్నర్.
సీనియర్ గర్ల్స్ వాలీబాల్ - విన్నర్.
జూనియర్ గర్ల్స్ ఖో -ఖో - రన్నర్.
జూనియర్ గర్ల్స్ వాలీబాల్ - రన్నర్.
జూనియర్ బాయ్స్ ఖో -ఖో - రన్నర్.
జూనియర్ బాయ్స్ వాలీబాల్ - రన్నర్.
సీనియర్ బాయ్స్ ఖో -ఖో - విన్నర్.
సీనియర్ బాయ్స్ వాలీబాల్ - విన్నర్.
సీనియర్ బాయ్స్ కబడ్డీ - విన్నర్

మండల స్థాయి క్రీడా పోటీల్లో మంచి ప్రతిభ చూపిన 20 మంది విద్యార్థులు జోనల్ లెవెల్ (ముదిగొండ, నేలకొండపల్లి, కూసుమంచి, తిరుమలయ పాలెం, మండల్స్ ) కు ఎంపికైనారు.నిత్య సాధన, మంచి క్రీడా శిక్షణ, క్రమశిక్షణ తో 2018 నుండి నేటి వరకు మండల సాయి క్రీడా పోటీల్లో తమ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నారు, ప్రతి సంవత్సరం చాంపియన్లుగా నిలుస్తున్నారు.తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు మండల స్థాయి క్రీడా పోటీల్లో ఛాంపియన్లుగా నిలిచిన సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి , ఫిజికల్ డైరెక్టర్ వి. శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి విజయాలు సాధించి పాఠశాలకు మరియు గ్రామానికి మరింత మంచి పేరు తీసుకురావాలని వారి విద్యార్థులను ఆకాంక్షించారు.

# జమిలి ఎన్నికలు బిజెపి కుట్రలో భాగమే

## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా




ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 21:

దేశ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన నిరుద్యోగం, పేదరికం, అధిక ధరలు మొదలైన సమస్యలన్నింటినీ పక్కనపెట్టి కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం లోక్ సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు కలిపి జమిలీగా ఒకేసారి ఎన్నికలు జరపాలన్నటువంటి ప్రమాదకరమైన ఆలోచన చేస్తున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. శనివారం వై.శ్రీనివాసరావు అధ్యక్షతన బోడేపూడి విజ్ఞాన కేంద్రం శాఖ మహాసభలో ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువులను అధిక ధరలకు కొనలేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పాలకులు చోద్యం చూస్తున్నారని చెబుతూ ప్రజల ప్రధాన సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాల్సింది పోయి దేశంలో ప్రతిపక్ష పార్టీలు లేకుండా చేయాలన్న దుష్ట బుద్ధితో రాజ్యాంగ వ్యవస్థలన్నింటిలోకి చొరబడి ఆటంకాలు కల్పించడంతో పాటు ప్రజలలో మతోన్మాద భావనలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. సిపిఎం పార్టీ నిర్మాణం ప్రజాస్వామ్య యుతంగా ఉంటుందని గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మహాసభలు నిర్వహించి కొత్త కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో బిజెపి వ్యతిరేక కూటమిని బలపర్చాల్సి ఉందన్నారు. శాఖ మహాసభలో బీవీకే శాఖ నూతన కార్యదర్శిగా ఎస్.కె.అఫ్జల్ మియా ఎన్నికయ్యారు. మహాసభలో నాయకులు ఎం. సుబ్బారావు, ఎన్. వీరబాబు, ఎస్. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బ్లాక్ డే జయప్రదం చేయండి



## అఖిలపక్ష కార్మిక రైతు సంఘాల పిలుపు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 21:

కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కిసాన్ సంయుక్త మోర్చా ఎస్కేయం ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 23న దేశవ్యాప్త బ్లాక్ డే ను జయప్రదం చేయాలని అఖిలపక్ష కార్మిక, రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. మంచికంటి భవన్ నందు అఖిల పక్ష కార్మిక, రైతు సంఘాల సంయుక్త సమావేశం ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎండి వై పాషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అఖిలపక్ష కార్మిక సంఘాల రైతు సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గళం ఇప్పాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందన్నారు. రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలతో పాటు కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలన్నారు. రద్దు చేసే వరకు తమ పోరాటం ఆగబోదని వారు స్పష్టం చేశారు. రైతు సంఘాలతో జరిగిన చర్చలలో కనీస ధరను ప్రకటిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు ఎందుకు ప్రకటించలేదు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రధానిపై ఉందన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా దేశంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నల్ల జండాలతో నిరసన తెలియజేస్తూ బ్లాక్ డేను నిర్వహిస్తున్నారని ఖమ్మంలో కూడా ఈనెల 23వ తేదీన బ్లాక్ డే నిర్వహించనున్నట్లు వారు ఈ సందర్భంగా వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ, తోట రామాంజనేయులు ,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి రామయ్య ,వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు మక్కా శేఖర్ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ ఉపాధ్యక్షులు పేరబోయిన మోహన్ రావు, ఐఎన్టీయూసీ నాయకులు పాల్వంచ కృష్ణ, షేక్ అపజల్ సీఐటీయూ జిల్లా నాయకులు నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ మార్పులో భాగంగా ప్రజల్లో సమానత్వాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్




నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షన జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ , ఎస్టీల అత్యాచారాల కేసులకు సంబంధించిన విషయాలపై సమీక్షించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి మాట్లాడుతూ నేర ప్రవృత్తి, వివక్షకు తావులేని సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచాలని ఆయన తెలిపారు. అత్యాచార కేసులకు సంబంధించి పోలీస్ అధికారుల సహకారం తీసుకుంటూ సమన్వయంతో సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డివిఎంసి సభ్యులకు సూచించారు. దళితులు ఎలాంటి వివక్షకు గురికాకుండా, వారిలో మనస్తైర్యాన్ని పెంపొందించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచిం చారు. గ్రామాల్లో ఎస్సీ ఎస్టీ అత్యాచార చట్టం ప్రాముఖ్యతను కళాబృందాల ద్వారా అవగాహన కల్పించాలని ఆయన అధికారులు సూచించారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావునీయకుండా నిష్పక్షపాతంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. బాధిత కుటుంబాలకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని అతి తొందరలో ఇవ్వడం జరుగుతుందని సభాపతి హామీ ఇచ్చారు. జిల్లాలో కేసులను తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా డివి ఎంసి సమావేశాలు నిర్వహించాలని సభాపతి అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామాల్లో సూచిక బోర్డులను ప్రదర్శింపచేయాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారానికి పోలీస్, రెవెన్యూ అధికారులు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఎస్సీ , ఎస్టీల భూ సమస్యలపై దృష్టి సారించి పరిష్కార దిశగా పనిచేయాలని సభాపతి సూచిం చారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్ , డిఎస్సిడిఓ మల్లేశం, డిబీసీడిఓ ఉపేందర్, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డిఎఫ్ఓ వెంకన్న, డీఎస్ఓ మోహన్ బాబు, కమిటీ సభ్యులు అనంతయ్య, జగదీష్, దస్తప్ప, కిరణ్ రోనాల్డ్, సురెందర్ లు పాల్గొన్నారు.



# నార్సింగి విద్యుత్ ఉపకేంద్రంకు సెల్ ఫోన్ బహుకరణ



నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:సెప్టెంబర్ 21:

మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని 33/11కెవి.విద్యుత్ ఉపకేంద్రంకు శనివారం రోజు ఆర్కెల మాజీ ఎంపిటిసి సభ్యులు రాజు నాయక్ స్మార్ట్ ఫోన్ ను బహుకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ స్టేషన్ లో సెల్ ఫోన్ లేకపోవటంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని, ఈవిషయాన్ని దృష్టిలో ఉంచుకుని సెల్ ఫోన్ బహుక రించినట్లు పేర్కొన్నారు.రాత్రి వేళలో విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు ఎవరికి ఫోన్ చేయాలో అర్థంకాని పరిస్థితి దాపురించిందని వెల్లడించా రు.ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని సబ్ స్టేషన్ కు సెల్ ఫోన్ బహుకరించామని పేర్కొన్నారు.సబ్ స్టేషన్ మొబైల్ నంబర్ 9492079443 కు విద్యుత్ అంతరాయం ఏర్పడితే వినియోగదారులు ఫోన్ లో సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆపరేటర్ ఎండి.సద్దాం హుస్సేన్,లైన్ మెన్ సాయబు, సురేందర్, ఆర్టిజన్ ఎం.బాబునాయక్, ఆఫీసు అసిస్టెంట్ వడ్ల అభిషేక్ తదితరులు ఉన్నారు.సబ్ స్టేషన్ కు సెల్ ఫోన్ అందజేయడం పట్ల విద్యుత్ సిబ్బంది రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు భరోసా ఎప్పుడు సారు ఇచ్చుడు

## తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు రెడ్డి మల్లేష్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :

రైతు భరోసా ఎప్పుడు ఇస్తారు అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు రెడ్డి మల్లేష్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ అయిపోయింది మరి ఎప్పుడు ఇస్తారు అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కౌలు రైతుల కు రైతు భరోసా ఇచ్చే విషయంలో కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్లారిటీ ఇవ్వలేదు అలాగే పక్క రాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే ఆసరా పింఛన్లు 4000 రూపాయలు చేశారని గుర్తు చేశారు. ఎన్నికల ప్రచారంలో రైతులకు వరి పంటకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని అన్నారు ఇప్పుడేమో సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని మాయమాటలు చెబుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులపై దయ తలచి రైతులు పండించిన ప్రతి గింజకు సన్న వడ్లకు దొడ్డు వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అంగన్వాడీ సెంటర్‌లో పోషణ అభియాన్ వారోత్సవాలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

సీడీపీఓ ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ అనుపురం అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలు సమావేశం ఏర్పాటు చేసి గర్భధారణ సమయంలో తీసుకోవలసిన పోషకాహారం గురించి కాలుష్యం టాబ్లెట్స్ వాడుకోవాలని తెలిపారు ఆహారంలో వైవిధ్యాన్ని అనుగుణంగా ఉండేలా పౌష్టికాహారం తీసుకోవాలి అని బాలింతలకు తెలపరు ఈ కార్యక్రమంలో ఆశాలు అంగన్వాడి టీచర్లు విమల ఉజ్వాల గర్భవతులు బాలింతలు పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు



నీలగిరి వార్త ప్రతినిధి ఆదిలాబాద్ :

మందమర్రి పట్టణంలోని పాత సినిమా హాల్ ప్రాంతానికి చెందిన షీలకే మరొటీ (40) సమాచారం కోసం కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. మద్యానికి బానిసై ఇంట్లో 17వ తేదీన కుటుంబ సభ్యులతో గొడవ పడి ఇంటి నుంచి వెళ్లినట్లు తెలుస్తోంది. తిరిగి ఇంటికి రాకపోవడంతో మరొటీ ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు వెతుకుతున్నారు. ఎవరైనా వ్యక్తిని గుర్తిస్తే కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని చందు 9391163055, గణేష్ 6301119010 కోరుతున్నారు.

## రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పింక్ కలర్ డే సంబరాలు



**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**
కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్ లో గల రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పింక్ కలర్ డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలో విద్యార్థిని, విద్యార్థులు పింక్ కలర్ దుస్తులు ధరించి అందరిని అలరించే విధంగా పాఠశాలకు రావడం జరిగింది. ముఖ్యంగా ఇందులో కిండర్ గార్డెన్ చిల్డ్రన్స్కి వివిధ రకాల చిత్రాల ద్వారా, పాటలు, నృత్యాలు, కార్యకలాపాల ద్వారా పిల్లలకు అర్థమయ్యేలా చూపించి పింక్ కలర్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎం.ఆనంద రెడ్డి గారు మాట్లాడుతూ పిల్లలకు రంగుల పై అవగాహనను, వాటి యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి ఫర్వీన్ సుల్తానా గారు, డ్రాయింగ్ టీచర్ ఉమామహేశ్వరి, సుష్మ, మాధవి, సుజాత ,లలిత, శోభారాణి, శోభారాణి ,దీపిక, సరస్వతి ,స్వాతి ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## బీజేపీ సిద్ధాంతాలు వివరించి బీజేపీ సభ్యత్వం తీసుకోమని అడగాలి

- సభ్యత్వం లో బీజేపీ తన రికార్డును తానే బద్దలు కొట్టుకుంటుంది
- 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యత్వం తీసుకునేలా చూడాలి
- వ్యాపారులు, సీనియర్ సిటిజన్స్ బీజేపీ వెంటనే ఉన్నారు
- నిజామాబాద్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా








**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజన్స్ మరియు వ్యాపారస్తుల సమావేశం బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. అనంతరం 39 వ వార్డు పరిధిలో కాలనివాసులచే సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలు వివరించి బీజేపీ సభ్యత్వం తీసుకోమని అడగాలని ప్రజలు సభ్యత్వం చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనీ అన్నారు. సభ్యత్వం లో బీజేపీ తన రికార్డును తానే బద్దలు కొట్టుకుంటుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యత్వం తీసుకునేలా చూడాలని అన్నారు. వ్యాపారులు, సీనియర్ సిటిజన్స్ బీజేపీ వెంటనే ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు భరత్, కౌన్సిలర్ లు శ్రీనివాస్, నరేందర్, నాయకులు వేణు, వీరేశం, సరోజ, అనిత, వెంకట్ రెడ్డి, రాజగోపాల్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## టౌన్ లెవల్ ఫెడరేషన్ అధ్యక్షురాలు, ప్రియదర్శిని సంఘం సభ్యురాల్ల పై చర్యలు తీసుకోవాలి

**ఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షురాలు**
**అన్నెపర్తి రాణి**
**మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఆర్పీల నిరసన**





**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**
టౌన్ లెవెల్ ఫెడరేషన్ అధ్యక్షురాలు వెన్న కవిత, ప్రియదర్శిని సంఘ సభ్యురాలు భాగ్యమ్మలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రిసోర్స్ పర్సన్ జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వద్ద శనివారం రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీలు) సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీసుకున్న పొదుపు సంఘం డబ్బుల నిమిత్తం రికవరికి వెళ్తే పదేళ్లుగా లెక్కలు చూపించకుండా లేనిపోని నిందలు మోపి తమను తొలగించాలని జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టౌన్ లెవెల్ ఫెడరేషన్ అధ్యక్షురాలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒక్కసారి మారాల్సి ఉండగా ఒక్కరే పది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని వాపోయారు. అరకొర వేతనాలతో కుటుంబం గడవని పరిస్థితి నెలకొందని అలాంటి మాపై నిందలు మోపి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారి నుంచి తమకు ప్రాణహాని ఉందని తక్షణమే ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. తమపై అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై తొలగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో తమ సమస్యలు పరిష్కరించాలని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమళ్ల అన్నపూర్ణకు దరఖాస్తు అందజేశామని గుర్తు చేశారు. వారిపై చర్యలు తీసుకొని పక్షంలో సోమవారం కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు కోతి పద్మ, కోల మంగ, బీబీ, మంత్రాల పద్మ, గోన విజయమ్మ, కప్పల పద్మ, నూర్జహాన్, రెహానా, లక్ష్మీ ప్రియ, రజినీ, నాగమణి, రాణి, నాగమణి, కట్ట రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ స్కూల్లో రెయిన్బో డే వేడుకలు

**ఇంద్రధనస్సు రంగులలో మెరిసిన విద్యార్థులు**



**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 21:**
చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ స్కూల్ లో శనివారం మధ్యాహ్నం వినూత్న కార్యక్రమం జరిగింది. నర్సరీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిట్టి పొట్టి చిన్నారులు, అందమైన ముద్దుగుమ్మలు ఇంద్రధనస్సు ఆకారంలో ఏడురంగుల దుస్తులు ధరించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు,గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రకృతి మనిషి జీవితంలో ఒక భాగం అని, ప్రకృతికి మన జీవితంతో విడతీయలేని అనుబంధం ఉందన్నారు. ఇంద్రధనస్సులో ఉన్న ఏడు రంగులు కలిస్తే వచ్చే రంగు తెలుపు అని, ఇది శాంతికి, స్వచ్ఛతకు చిహ్నమని అన్నారు. ఇంద్రధనస్సు మానవ జాతికి నూతన ఉత్సాహం, ఉత్తేజం ఇస్తుందని, ఈ ఇంద్రధనస్సులా విద్యార్థుల భవిష్యత్తు కూడా ఉజ్వలంగా, రంగులమయంగా, స్ఫూర్తిదాయకం కావాలని అయన ఆశా భావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారా యణ మూర్తి , ఇంచార్జి కందుల కృష్ణయ్య, పులిపాటి రాధిక,విజయ కుమారి మరియు ఇతర అధ్యాపక బృందం,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 21:**



స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ తొలి ఉద్యమ నేత స్వర్గీయ కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా శనివారం చండూరు పట్టణ కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నాయకులు లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ కోసం మంత్రి పదవి త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి, బడుగు బలహీన వర్గాల బాగు కోసం తపించారని, ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన వేసిన బాటలో యువత నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం బిక్షమయ్య ,గౌరవ అధ్యక్షులు పులిపాటి ప్రసన్న, గౌరవ సలహాదారు కోడిగిరి బాబు, ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, ఉభయ దేవాలయాల చైర్మన్ రావిరాల నగేష్, మున్సిపల్ కౌన్సిలర్లు గుంటి వెంకటేశం, కోడి వెంకన్న,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాస్, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు రాపోలు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్,సహాయ కార్యదర్శి చెరుపల్లి అంజయ్య, ప్రచార కార్యదర్శి చిట్టి ప్రోలు వెంకటేశం, కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు తిరందాసు శ్రీనివాసులు, కార్మిక సంఘం అధ్యక్షులు రాపోలువెంకటేశం,పులిపాటి గోపయ్య, రావిరాల శ్రీను, కర్నాటి శీను,తిరందాసు గోపాల్, కోమటి ఓంకారం, కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు జూలూరి వెంకటేశం, సంగేపు శ్రీనివాసులు, రాపోలు ప్రభాకరు, మార్కండేయ యువజన సంఘం అధ్యక్షులు గంజి గంగాధర్ ,గంజి అశోక్, మనీ ,శివ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి గౌరి తనయుడు

- **సాయి నగర్ కాలనీ ఫేస్ 2, లడ్డు రూ. 1,20,500/**
- **స్వామి మణిహారం రూ.30 వేల 500 వందలు**









**హయత్ నగర్ నీలగిరి వార్త( సెప్టెంబరు 21):**
రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట పురపాలక సంఘం 4వ వార్డు పరిది సాయి నగర్ కాలనీ ఫేస్- 2,లో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటి,త్రిశూల్ యూత్ అధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ నిమజ్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది. 14,రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించిన గణణాథునికి శుక్రవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సాహంగా ఊరేగింపుగా తీసుకెళ్ళి సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.వేడులలో విగ్రహదాత స్థానిక కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి, హయత్ నగర్ సిఐ పల్సం నాగరాజు గౌడ్, ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ లు పసుల రాజేందర్, పండుగల జయశ్రీ రాజు, కందాడ అనుపమ సుప్రసేనా రెడ్డి, సొసైటీ బ్యాంకు డైరెక్టర్ ఇటికల మహేందర్ రెడ్డి, గంట సుదర్శన్ రెడ్డి, గోస్కొండ వెంకట్ రెడ్డి, ఇటికల మదుసూదన్ రెడ్డి, వడ్డేపల్లి దయాకర్ రెడ్డి, పిల్లి నాగేష్,లు, యువతి యువకులు ఈ ఉత్సాహంగా పాల్గొన్నారు. జై భోలో గణేష్ మహరాజ్ కి జై అంటు హోరెత్తించారు.విగ్రహాన్ని ప్రతిష్ఠించిన మండపం వద్ద వేలం పాటలు పోటా పోటీగా సాగింది. స్వామి వారి లడ్డు ను చివరకు కాలనీ వాసులు పడమటి మాదవి - సుధాకర్ దంపతులు వేలంపాటలో రూ.1 లక్ష 20, వేల 500 ఐదు వందలు,అలాగే స్వామి వారి మణిహారాన్ని రమనోహర్ రెడ్డి దంపతులు రూ. 30.వేల 100,ఒక వంద,లక్కీ డ్రా లో చిన్న లడ్డుని పిల్లి కృష్ణ -స్వాతి దంపతుల కూతురు వింద్ర లు సొంతం చేసుకున్నారు. అనంతరం ఈ దంపతులు వారి కుటుంబం సభ్యులతో కలిసి గణేష్ ఉత్సవాలలో పాల్గొన్ని, ఉత్సవ కమిటీ సభ్యుల చేతుల మీదుగా స్వామి లడ్డు, మణిహారాని ను కమిటీ సభ్యుల చేతుల మీదుగా అందుకున్నారు.తర్వాత అందంగా ముస్తాబు చేసిన హహనంలో గౌరి తనయుని గంగమ్మ ఒడికి చేర్చారు.



## పాఠశాలపై విచారణ



**దేవరకొండ నీలగిరి వార్త**
దేవరకొండ మండలంలో లిటిల్ ఫ్లవర్ ప్రవేటు పాఠశాలలో నిన్న సాయంత్రం పాఠశాల యాజమాన్యం ఫీజు పే చేయలేదని ఇద్దరు విద్యార్థినిలనుపాఠశాలలోసాయంత్రం 6 గంటల వరకు పాఠశాలలోనే ఉంచిన అంశంపై మీడియాలో ప్రచురితమైన వార్త తెలుసుకొని శనివారం ఉదయం లిటిల్ ఫ్లవర్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉన్న యూకేజీ, %వాఖ+%, 6, 7 తరగతుల విద్యార్థి విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఫీజుల గురించి మిమ్మల్ని ఏమైనా అడుగుతున్నారని అడగగా విద్యార్థిని విద్యార్థులు ఫీజుల విషయం మా వద్ద సార్ వాళ్లు ప్రస్తావన తీసుకురారని, కేవలం మా తల్లిదండ్రులకే ఫోన్ చేసి ఫీజు విషయాలు అడుగుతారని తెలిపారు. శుక్రవారం సాయంత్రం పాఠశాలలో లేటుగా ఉంచిన విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులని వివరణ అడగగా వారే స్వయంగా ఇట్టి సంఘటన తప్పుగా అర్థం చేసుకున్నామని తెలిపి రాతపూర్వకంగా వివరణ ఇవ్వడం జరిగింది. ఇట్టి అంశం పై పాఠశాల కరస్పాండెంట్ రాజేష్ ని వివరణ కోరగా వారు కూడా విద్యార్థులను ఎటువంటి ఫీజు అడగలేదని, వారిని కూడా నిర్బంధించలేదని తెలిపినారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల యాజమాన్యం రాతపూర్వకంగా ఇచ్చినటువంటి వివరణ ఆధారంగా నా యొక్క ఎంక్వయిరీ రిపోర్టు జిల్లా విద్యాశాఖ అధికారికి సమర్పించినైనది.

## హెచ్ డి ఎఫ్ సి బ్యాంకును ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ను శనివారం నాడు కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశం అనుసారం హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ను ప్రారంభించినట్లు ఇందుప్రియ తెలిపారు. దేవునిపల్లి ప్రజలకు అందుబాటులో ఉండేగా సేవలు అందిస్తామని అదేవిధంగా ఏటీఎం ఏర్పాటు చేస్తామని బ్యాంకు అధికారులు తెలిపారు. ఈ బ్యాంకులో అవసరమైన వారు బ్యాంకు కు వచ్చి ఖాతా తీసుకోవాలని బ్యాంకు మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది తోపాటు కౌన్సిలర్ పాత శివ కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఆకుల రూప రవి పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవ పతాక .. కొండా లక్ష్మణ్ బాపూజీ

**విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
నిఖార్సైన తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ఈ పేరు ఉద్యమాలకు చిరునామా నిజాం వ్యతిరేక ఉద్యమం వందేమాతర ఉద్యమం ప్రత్యేక తెలంగాణ ఉద్యమం సహకారోద్యమం ఆత్మగౌరవ ఉద్యమం దళిత బహుజన ఉద్యమం వీటన్నిటికీ అండగా జెండాగా నిలిచిన వారు కొండా లక్ష్మణ్ బాపూజీ నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాన్ని ధారపోసిన బహు అరుదైన నాయకుల్లో బాపూజీ ఒకరు .బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా కృష పాలన ను చేనేత ఇతర చేతివృత్తుల కార్మికుల బతుకుల్లో అన్నం మెతుకయ్యారు ఆధిపత్యాన్ని సహించని వ్యక్తిత్వం బాపూజీ సొంతం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం బహుజనులకు రాజ్యాధికారం అనే రెండు ప్రాథమిక లక్ష్యాల కోసం తన రాజకీయ జీవితాన్ని కొనసాగించారు. చేనేత కుటుంబంలో జన్మించిన కొండా లక్ష్మణ్ బాపూజీ 16 సంవత్సరాల ప్రాయంలో చాందా పట్టణంలో మహాత్మా గాంధీ చేసిన ప్రసంగానికి ముగ్ధుడై తన తెల్ల షరాయిని చించి గాంధీటోపీగా కుట్టుకుని ధరించారు. ఆ రోజుల్లో గాంధీ టోపీ ధరించడం అంటే నిజాం ప్రభుత్వంపై ధిక్కారమే.నాటి నుంచి తుది శ్వాస విడిచే వరకు గాంధీ టోపీ తోనే ఆయన దర్శనమిచ్చారు. 1938లో పౌర హక్కుల ఉద్యమ సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టయ్యారు. వందేమాతరం ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. 1940లో ఆంధ్ర మహాసభలో చేరి ఖద్దరు వస్త్రాల ప్రచారం ,అమ్మకం చేపట్టారు. 1942 లో క్విట్ ఇండియా ఉద్యమకాలం లో ఆబిడ్స్ పోస్ట్ ఆఫీస్ పై కోఠీలో ఉన్న బ్రిటిష్ రెసిడెన్సీ పై జాతీయ జెండా ఎగురవేసి సంచలనం సృష్టించాడు. నిజాం వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతూనే క్రిమినల్ లాయర్గా బాపూజీ పేరు ప్రఖ్యాతలు గడించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిర్బంధించబడిన నాయకులకు పార్టీలతో నిమిత్తం లేకుండా ఉచిత న్యాయ సాయం చేశాడు తెలంగాణ రాష్ట్ర సమితి కూడా ఆయన నివాసం జలదృశంలోనే పురుడుపోసుకుంది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ సారంపెల్లి కళావతి లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# పి ఏ సి చైర్మన్‌గా పదవి భాధ్యతలు స్వీకరించిన అరికెపూడి గాంధీ

### అభినందనలు తెలియజేసిన శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

నూతన పి ఏ సి కమిటీ చైర్మన్ గా శాసనసభ కమిటీ ఆవరణంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షములో శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సభాపతి కార్యాలయంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ గాంధీని ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సామ్యుల్ కార్తీక్ తో, యువజన, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ స్వరసిద్ధి వేంకటేశ్వరునికి శ్రీ శారదా "కూచిపూడి" డాన్స్ అకాడమీ నాయనమృత నృత్యాభినయం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

అన్నమాచార్య భావనా వాహిని వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మ శ్రీ పురస్కార గ్రహీత డా. శోభా రాజు అధ్వర్యంలో ఈ శనివారం అన్నమ స్వరార్చన సందర్భంగా శ్రీ స్వరసిద్ధి వేంకటేశ్వరునికి స్వామి వారికి కూచిపూడి నృత్యాభినయం నాయనమృతంగా జరిగింది. తొలుతగా విష్ణు సహస్రనామ స్తోత్రము, లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రం, అన్నమాచార్య అష్టోత్తర శతనామావళి, అన్నమ గాయత్రి అనే గురు స్తుతి తో ప్రారంభించగా, అన్నమ స్వరార్చనలో భాగంగా శ్రీ శారదా కూచిపూడి డాన్స్ అకాడమీ గురువు టి. వి. జయశ్రీ వారి శిష్యబృందం కార్తిక, అక్షయని, మణిమేఖల, వరుణి, భార్గవి, ప్రణవిక, ప్రవస్తి, అన్విత, సహస్ర, జోవిత, వైభవి, తపిత, మోక్షిత, గానవి, సుధీక్ష, ఆరాధ్య, శాంభవి, శ్రీవిద్య, చిద్విలాసిని, శాన్వి, సౌమ్య, చైత్ర సంయుక్తంగా కూచిపూడి నృత్యార్చన చేశారు. ఇందులో భాగంగా, "వినాయక వందనం, వినరో భాగ్యము, ముద్దుగారే యశోద, అదిగో అల్లదిహెూ, భావములోన బాహ్యమునందును, తందనానా అహి, జయలక్ష్మి - వరలక్ష్మి" అనే ప్రఖ్యాత అన్నమయ్య సంకీర్తనలకు నాయనమృతంగా నృత్యాభినయం చేసి శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామివారిని భక్తి పూర్వకంగా సేవించి అందరినీ ఆనందపరిచారు. తదుపరి పద్మశ్రీ డా. శోభా రాజు ఒక అన్నమయ్య సంకీర్తనకు విశ్లేషణ ఇచ్చారు. అనంతరం కళాకారులకు అన్నమాచార్య భావనా వాహిని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ డా. శోభా రాజు జ్ఞాపికను అందించారు. చివరిగా, శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మంగళహారతి ఇచ్చి, పసందైన ప్రసాదాన్ని పంచిపెట్టడంతో కార్యక్రమం ఆద్యంతం అందరినీ అలరించింది.

# 13 రోజుల గణపతి లడ్డును సోంతం చేసుకున్న ఎల్లేష్ దంపతులు



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఆర్ జి కే యూత్ అసోసియేషన్, జి ఎస్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో ప్రతిష్టించిన ఆ గణనాధునికి 13 రోజులు పూజలు అందించిన.... మోక్ష ఫలితం గణపతి లడ్డును శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ చేతుల మీదుగా □3.15లక్షలకు సొంతం ...దీపా ఎల్లేష్. దంపతులు.సొంతం చేసుకున్నారు

శేరిలింగంపల్లి:

శేరిలింగంపల్లి పాపిరెడ్డి కాలనీ రాజీవ్ గృహకల్ప లోని ఆర్ జి కె యూత్ అసోసియేషన్, జె ఎస్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడి లడ్డును వేలం పాట 13వ రోజు శుక్రవారం నాడు నిర్వహించారు. 3లక్ష 15 వెయ్యి రూపాయలకు దీప ఎల్లేష్ దంపతులు... కైవసం చేసుకున్నారు. ఈ వేలం పాటను స్థానిక ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ ప్రారంభించి మాజీ కౌన్సిలర్లు మోహన్ గౌడ్, గుర్రపు రవీందర్, చందానగర్ సీనియర్ లీడర్ రఘునాథరెడ్డి చేతుల మీదుగా లడ్డును అందించారు. గణేషుడి నవరాత్రి ఉత్సవాలలోభాగంగా 13రోజులు భక్తి శ్రద్ధలతో భజనలతో నిత్యాన్నదానాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా పూజలందుకొన్న మహిమగల్గిన రాజీవ్ గృహకల్ప గణనాథుడి లడ్డు దీప ఎల్లేష్ దంపతులు కైవాసం చేసుకున్నారు. ఆ లంబోదరుడి లడ్డు తమకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని దీప ఎల్లేష్ దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. వేలం పాటలో లడ్డు కైవసం చేసుకోవడానికి పలువురు పోటీ పడినప్పటికీ చివరకు దీప ఎల్లేష్ దంపతుల కే ఆ ప్రతిష్టాత్మకమైన గణేషుడి మహాప్రసాదమైన లడ్డును తగ్గించుకోవడం చాలా ఆనందంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మోహన్ గౌడ్, గుర్రపు రవీందర్, ఆర్ జి కె యూత్ అసోసియేషన్ సభ్యులు, జె ఎస్ ఆర్ యువసేన అసోసియేషన్ సభ్యుల తో పాటు కాలనీ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా మనమరాలు బేబీ భేరి సహస్ర యాదవ్ జన్మదిన వేడుకలు

### బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేర్లింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తన మనవరాలు బేబీ భేరి సహస్ర యాదవ్ జన్మదిన వేడుకలను తన స్వంత గృహంలో ఘనంగా నిర్వహించారు. చిరంజీవి సహస్ర యాదవ్ కు తల్లిదండ్రులు బేరి శ్రీనివాస్ యాదవ్ మరియు బేరి సంధ్య యాదవులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ పుత్రికోత్సహం వ్యక్తపరిచారు. కుటుంబ సభ్యులందరూ బేబీ సహస్ర యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొని బేబీ సహస్ర యాదవ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ బేబీ సహస్ర యాదవ్ కు మూడవ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ సహస్ర యాదవ్ చక్కగా ఎదిగి అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని మంచితనంతో మంచి నడవడికతో అందరి మన్ననలను పొందాలని తన అనుకున్న లక్ష్యానికి చేరుకోవాలని తన ఆశయాలు నెరవేర్చుకోవాలని తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించాలని సాటి



మనిషి పై అభిమానంతో ఉండాలని అన్నారు.వందేళ్లు దిగ్విజయంగా వర్ధిల్లాలని తన మనమరాలు బేబీ సహస్ర యాదవ్ పై అక్షింతలు జల్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అమ్మమ్మ లక్ష్మి, అనిత సాగర్, మరియు కాలనీ పెద్దలు మహిళా సోదరులు చిన్నారులు పాల్గొని సహస్ర యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రత్యేకమైన దృష్టిపెట్టి ఆక్సిడెంట్‌లు జరగకుండా జాగ్రతలు తీసుకోవాలి

### జిల్లా ఎస్‌పి నారాయణ రెడ్డి, ఐపీఎస్




నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా ఎస్పి కే.నారాయణ రెడ్డి, ఐపీఎస్ జిల్లా పోలీస్ అధికారులందరితో సమీక్షా సమావేశం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎస్పి ముందుగా జిల్లా నమోదు అయిన కేసుల వివరాలను మరియు పెండింగ్ కేసుల అడిగి తెలుసుకున్నారు . ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను వెంటనే పూర్తి చేయాలని అట్టి కేసు లను డిఎస్పి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు దృష్టి సారించి వాటిని వెంటనే పూర్తి చేయాలని, పోలీస్ అధికారులందరు రోడ్డు ఆక్సిడెంట్‌లు, ఆత్మహత్యలు కేసులను తగ్గించుట పైన మైయు తమ తమ పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో సిసిటివిల ఏర్పాటు, వెహికిల్ చెకింగ్, డ్రంక్ , డ్రైవ్ చెకింగ్, మట్కా ,జూదం లాంటి అసాంఘిక కార్యకలపాలపైనా ఎన్ఫోర్మెంట్ వర్క్ పెంచాలని, ఆక్సిడెంట్ లు, ఆత్మహత్యలు జరుగకుండా గ్రామాలలో



పట్టణాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, 5ఎస్ పద్దతిని ప్రతి పోలీస్ స్టేషన్ లో పాటిం చాలని, నిర్లక్ష్యం వహించకూడదు అని కేసుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ నందు నమోదు చేయాలని, పోలీస్ స్టేషన్ లోని ప్రతి యొక్క ఫంక్షన్లో వెర్టికల్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్‌బిడబల్యూ లు పెండింగ్ లేకుండా చూడాలని తెలిపినారు. పాత నేరస్థులు, రౌడీ షీటర్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టి వారికి కౌన్సెలింగ్ లు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్‌పి తెలిపినారు.పోలీస్ స్టేషన్ లలో నమోదైన గ్రేవ్ కేసులలో నిందితులకు తప్పని సరిగా శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేయాలని, మహిళలపైనా జరుగుతున్నా నేరాలు, ఎస్‌సి,ఎస్‌టి సంబంధిత లాంటి నేరాలపైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని,డైల్ 100 ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని జిల్లా ఎస్‌పి తెలిపినారు..

ఇట్టి కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి ,తాండూర్, పరిగి మరియు వికారాబాద్ డిఎస్‌పి జిల్లా ఇన్స్పెక్టర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ అధికారులు, జిల్లా ఎస్‌ఐ అధికారులు,ఆర్‌ఐలు,ఆర్‌ఎస్‌ఐ లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గ్రేటర్‌లో అభివృద్ధి పనులను అమలు చేయడానికి అధ్యాయనం

### స్టడీ టూర్ లో పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన ఎలా ఉన్నాయో తెలుసుకోవడానికి, గ్రేటర్ హైదరాబాద్ నుండి 50 మంది కార్పొరేటర్లు నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్టడీ టూర్‌లో భాగంగా లక్నో నగరానికి వెళ్లారు.అక్కడ, ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న మౌలిక వసతులు, జరుగుతున్న అభివృద్ధి పనులను అక్కడి అధికారులతో కలిసి పరిశీలించారు. బౌగోలిక పరిస్థితులు, అక్కడి ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతుల గురించి తెలుసుకొని, హైదరాబాద్ నగరంలో అమలు చేయాల్సిన నియమ నిబంధనలు, అభివృద్ధి విధానాలపై అధ్యయనం



చేశారు.ఈ సందర్భన ప్రధాన ఉద్దేశ్యం రెండు నగరాల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందించడం, అలాగే పౌర అభివృద్ధి కార్యక్రమాల్లో సహకార అవకాశాలను అన్వేషించడం అని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.

# ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దుస్తుల పంపిణీ



### ప్రధానోపాధ్యాయుడు చేతులు మీదుగా విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ అందజేత

### ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన ఉంటుంది

### చెల్లాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు. తుప్పలి ఆనంద్ కుమార్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి కుల్కచర్ల

వికారాబాద్ జిల్లా కులకచ్చర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల యందు పేరెంట్స్ మీటింగ్ తుప్పలి ఆనంద్ కుమార్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారంగా నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్ లో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన దుస్తులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. పేరెంట్స్ మీటింగ్ అనంతరం విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల చేతుల మీదుగా విద్యార్థులకు ఈ దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను సరి చేస్తూ ఉండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన వస్తువులను సమకూర్చడం అందరూ సమానంగా కనిపించాలని దుస్తులను పంపిణీ చేయడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులలో డ్రెస్ కోడ్ అనేది అందరిని ఒకే కుటుంబంలో చూడటం విద్యార్థుల కావలసిన సౌకర్యాలు సమకూర్చడం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయడానికి బట్టి గ్రామాలలోని ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని రకాలుగా అర్హత కలిగిన ఉపాధ్యాయుల చేత బోధన చేయడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని అన్నారు. విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలను ఉచిత నోట్ బుక్స్‌లు మరియు దుస్తులు కావలసిన వాటిని సమకూరుస్తూ పేదవారికి అండగా ప్రభుత్వం నిలుస్తుంది అన్నారు. సామాన్య ప్రజలు తమ పిల్లల్ని చదివించాలంటే ఆర్థిక స్తోమత లేని కుటుంబాలకు ప్రభుత్వం ఈ రకంగా ఆదుకోవడం ఎంతో శ్రేయస్కరం అన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ భారతమ్మ, మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య, గ్రామ పెద్దలు, అమృతయ్య, వెంకట్ రాములుగౌడ్, చెన్నయ్య, రామయ్య, చెన్నయ్య, శ్రీనయ్య, మొగులయ్య, శ్రీనివాస్ ,రాఘవేందర్ ,నరసింహులు, కేశవులు, రాములు,పాఠశాల ఉపాధ్యాయులు,దత్తయ్య, శ్రీనివాస్ ,పద్మమ్మ,ఎల్లమ్మ, సుజాత, మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఐసిఐసిఐ హెూం ఫైనాన్స్ ఘనంగా రెండవ వార్షికోత్సవం




ఎల్బీనగర్ నీలగిరి వార్త. ( సెప్టెంబరు 21):

హైదరాబాద్ ఇసిఎల్ లోని ఐసిఐసిఐ హెూం ఫైనాన్స్ బ్రాంచ్ రెండో వార్షికోత్సవం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన సామాజిక కార్యకర్త మదర్ తెరిసా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి.శంకర్ , ఐసీఐసీఐ హెూం ఫైనాన్స్ టెరిటరీ మేనేజర్ బ్రాంచ్ మేనేజర్ సురేష్, సేల్స్ మేనేజర్ ఎం. వెంకటేష్, చైతన్య బ్రాంచ్ స్టాఫ్, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఇంజనీర్స్ డే ఘనంగా వేడుకలు



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఈ కార్యక్రమంలో ప్రసిద్ధ వ్యక్తుల సందేశం ఏమిటంటే, విశ్వేశ్వరయ్య రూపకల్పన చేసిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు, ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శం కావాలని, విద్యార్థులు కూడా ఇంజినీరింగ్ విజయాల్లో అగ్రగాములుగా నిలవాలని వారు కోరారు. కష్టపడి చదివి విజయాలను సాధించడానికి విద్యార్థులు పట్టుదలగా ఉండాలని ముఖ్య అతిథులు అతిథులు తెలియజేశారు. ముఖ్య అతిథులు రాజశేఖర్ రెడ్డిలిలి, ప్రెసిడెంట్, క్రెడాయ్, హైదరాబాద్

గౌరవ అతిథులు:

- డా. కె. విజయ కుమార్ రెడ్డిలి, రెక్టార్, జె ఎన్ టి యు హెచ్
- డా. కె. వెంకటేశ్వర రావులి, రిజిస్ట్రార్, జె ఎన్ టి యు హెచ్
- డా. జి. వి. నరసింహా రెడ్డిలి, ప్రిన్సిపాల్, జె ఎన్ టి యు హెచ్ యుసిఈఎస్‌టిహెచ్
- ఈ ఆర్ సి ఏ . ప్రసాద్, డైరెక్టర్, మెటీ ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ పి లిమిటెడ్
- డా. బి. డీన్ కుమార్‌లి, సివిల్ ఇంజినీరింగ్ హెడ్ .ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల లక్ష్యం- సలేంద్ర సత్యనారాయణ



నీలగిరి వార్త ప్రతినిధి ఆదిలాబాద్ :

మందమర్రి కె కె ఓ సి గని కార్మికులతో శనివారం సలేంద్ర సత్యనారాయణ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ కార్మికులతో మాట్లాడుతూ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమారులు యాజమాన్యంతో జరిగిన చర్చలలో పాల్గొన్నారని సంస్థకు వచ్చిన లాభల్లో కార్మికులకు 33%, 788.20 కోట్లు చెల్లించడానికి నిర్ణయం జరిగిందని అన్నారు. కార్మికులకు 1,50,000 వెయ్యిల నుండి. 2,40,000 రూపాయలు రానున్నట్లు తెలిపారు. కాంట్రాక్టు కార్మికులకు 67% శాతం యాజమాన్యం వాటా 5000 ఇవ్వనున్నట్లు తెలిపారు. వరద బాధితుల సహాయార్థం 10.25 కోట్ల రూపాయలను యాజమాన్యం వాట నుండి చలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజ్యం, బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, ఏరియా నాయకులు అరకొండ ఆంజనేయులు, ఫిట్ సెక్రటరీ కుమారస్వామి, జెట్టి మల్లయ్య యాదవ్, కోటయ్య, సేఫ్టీ కమిటీ మైన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫేర్‌లో సత్తా చాటిన వేములవాడ శిశు మందిర్ విద్యార్థులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కోరుట్ల శిశు మందిర్ కేంద్రం గా గత రెండు రోజులుగా నడుస్తున్న కరీంనగర్ విభాగ్ లెవెల్ నాలుగు జిల్లాల స్థాయి శిశు మందిర్ పాఠశాల సైన్స్ ఫేర్ లో వేములవాడ శిశు మందిర్ విద్యార్థులు సత్తా చాటారు చిరంజీవి మేరుగు ఆరాధన హసిని చిట్ల చందనశ్రీ మంచకట్ల శివరాజ్ మంతెన హర్షిత లు ప్రథమ స్థానంలో నిలవగా చిరంజీవి చిలుక మనస్విని రోహిణి కీర్తన లు ద్వితీయ స్థానంలో నిలిచారు ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను మరియు సైన్స్ టీచర్లను పాఠశాల యాజమాన్యం అభినందించింది గెలుపొందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్ లో జరిగే సైన్స్ ఫేర్ లో పాల్గొంటారని పాఠశాల ప్రధానాచార్యులు చిలుక గట్టు తెలిపారు.